హైరిస్క్ అయినా.. సుఖ ప్రసవమే లక్ష్యం

- ఆదర్శంగా నిలుస్తున్న బాన్సువాడ మాతాశిశుఆరోగ్య కేంద్రం
- దేశంలోనే గుర్తింపు.. రాష్ట్రంలో ఏకైక ఆసుపత్రి



2లో..

పేషెంట్లు నేరుగా వైద్యులను సంప్రదించాలి

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జె. శివరాజ్



2లో..

డాక్టర్స్ డే పురస్కరించుకొని
నవతెలంగాణ ప్రత్యేక సంచిక



అనుదినం.. జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
04 పేజీలు | శనివారం 01 జులై 2023 | www.navatelangana.com

డాక్టర్స్.. స్టెతస్కోప్ సైనికులు



ఫైల్

- మహమ్మారి ఏదైనా ముందు వరుసలో వైద్యులే
- ఆయువు పోతున్నా ఆయుష్షులు పెంచారు
- అమ్మ జన్మనిస్తే.. డాక్టర్‌తో పునర్జన్మ
- కోవిడ్‌లో వైద్యుల సాహసాలకు తలవంచిన దేశం
- నేడు జాతీయ వైద్యుల దినోత్సవం

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

డాక్టర్.. స్టెతస్కోప్ పట్టుకున్న సైనికుడు. శత్రుమూకల నుంచి దేశ ప్రజలను కాపాడేందుకు సరిహద్దుల్లో ఆ సైనికులు పోరాటం చేస్తుంటే.. అదే దేశ ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా దేశంలో డాక్టర్లు కృషి చేస్తున్నారు. రోగుల బంధువుల నుంచి దాడులు జరుగుతున్నా.. రోగులకు ఆయుష్షు నింపేందుకు ముందుకు కదులుతున్నారు. ఈ క్రమంలో కుటుంబాలను, బంధువులను, శుభకార్యాలను సైతం కాదని వైద్యవృత్తిని ప్రథమ ప్రాధాన్యతగా నిర్వర్తిస్తున్నారు. ప్లేగూ, ఫ్లూ, కోవిడ్, ఎబోలా, ఎయిడ్స్ మహమ్మారి ఏదైనా దాన్ని తరమికొట్టే పోరాటంలో వైద్యులు ముందున్నారు. అలాంటి వైద్యులందరికీ జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా నవతెలంగాణ ప్రత్యేక కథనం..

జులై 1వ తేదీన ప్రతియేడాది జాతీయ వైద్యుల దినోత్సవం నిర్వహిస్తున్నారు. డాక్టర్ బిధాన్ చంద్రరాయ్(బీసీ రాయ్) (1జులై 1882–1జులై 1962) జయంతి, వర్ధంతి సందర్భంగా వైద్య రంగానికి ఆయన చేసిన విశేష సేవలను గుర్తించేందుకు జులై 1వ తేదీన జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుతున్నారు. గత 32 సంవత్సరాలుగా (1991) నుంచి దేశంలో డాక్టర్స్ డే నిర్వహిస్తున్నారు. డాక్టర్ బీసీ రాయ్.. ప్రముఖ వైద్యులు, విద్యావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక కార్యకర్త అలాగే రాజకీయ వేత్త. పశ్చిమబెంగాల్‌కు 1948–1962 వరకు 14 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా సేవలు అందించారు. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం.. ఫిబ్రవరి 4, 1961లో భారత అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' అవార్డు ఇచ్చి గౌరవించింది. ఆయన జీవితాన్ని ప్రజలకే అంకితం చేశారు. మిగతా 2లో..

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
తోటి డాక్టర్ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రజలకు, అధికారులకు, నాయకులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు..

డా॥ వసంత కుమారి
M.B.B.S., D.G.O.
స్త్రీ వైద్య నిపుణురాలు
ప్రెగ్నెన్సీ ముందు అవసరమైన కౌన్సిలింగ్ ▸ ప్రెగ్నెన్సీ చెకప్ ▸ సంతాన సాఫల్య చికిత్సలు ▸ నార్మల్ డెలివరీ ▸ సిజేరియన్ డెలివరీ ▸ నొప్పి లేకుండా ఎమర్జెన్సీ డెలివరీ చేయబడును. ▸ కౌమార దశ సమస్యలు (బ్లీడింగ్ : బహిష్టు సమస్యలు) ▸ హై రిస్క్ ప్రెగ్నెన్సీ (బి.పి., షుగర్, థైరాయిడ్) ▸ ప్రెగ్నెన్సీ మహిళలకు వ్యాక్సినేషన్ (గర్భ సంచి ముఖద్వార క్యాన్సర్ వ్యాక్సిన్) ▸ అపెండిక్స్ హెర్నియా ▸ పైల్స్ ▸ ప్రతి రోజూ మోనోపాజ్ సమస్యలు చూడబడును. ▸ గైనకాలజీ సమస్యలు ▸ రుతుక్రమ సమస్యలు ▸ గర్భ సంచి ఆపరేషన్లు
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు
With Best Wishes from :
వసంత జ్యోతి హాస్పిటల్
విజయ్ పబ్లిక్ స్కూల్ ప్లే గ్రౌండ్ ప్రక్కన, ఎం.జె. రోడ్, మామిడిపల్లి, ఆర్మూర్

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
తోటి డాక్టర్ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రజలకు, అధికారులకు, నాయకులకు
డాక్టర్స్ డే శుభాకాంక్షలు..

డా॥ నవీన్ బారడ్
M.D.S. - Endodontics
రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్ ప్రత్యేక నిపుణులు
Asst. Prof. at SB Patil Dental College.


డా॥ నిఖిత బారడ్
M.D.S.
నోటి క్యాన్సర్ ప్రతేక నిపుణులు
దత్త సాయి
అడ్వాన్స్ డెంటల్ హాస్పిటల్ & ఇంప్లాంట్ సెంటర్
విజేత అపార్ట్‌మెంట్ ప్రక్కన, పెర్కిట్ రోడ్, ఆర్మూర్.
సెల్: 99668 55339, 80733 63031

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
SAICHANDAN CHILDREN & MATERNITY HOSPITAL
MAHALAXMI COLONY, ARMOOR.
డాక్టర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రజలకు, అధికారులకు, నాయకులకు
డాక్టర్స్ డే శుభాకాంక్షలు..


డా॥ జె.శివరాజ్
MBBS, DCH, DTCD (Osm.)
TS State Core Committee Member IMA
Regd. No. 10292
పిల్లల వైద్య నిపుణులు మరియు టిబి, దగ్గు, దమ్ము, ఎలర్జీ వ్యాధుల నిపుణులు

డా॥ జె.శైలజా రాణి
MBBS, DGO (Osm.)
Regd. No. 12820
స్త్రీల వైద్య నిపుణురాలు
సంతానం కొరకు ప్రత్యేక చికిత్స నిపుణులు
✦ INCUBATOR CARE ✦ PHOTOTHERAPY ✦ IMMUNIZATION ✦ ECG ✦ POLIO ✦ DPT ✦ MEASLES ✦ MMR ✦ HEPATITIS B ✦ INCUBATOR ✦ TYPHOID VACCINE ✦ FAMILY PLANNING OPERATION ✦ INFERTILITY

సేవ కోసమే వైద్యవృత్తి

- స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ వసంతకుమారి
- గర్భిణులకు ప్రత్యేక కౌన్సెలింగ్



డాక్టర్ వసంతకుమారి

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రజలకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంత మహిళలకు వైద్య సేవలు చేయాలని ఉద్దేశంతోనే వైద్య వృత్తి ఎంచుకున్నట్లు వసంత జ్యోతి హాస్పిటల్ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ వసంతకుమారి తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా తోటి డాక్టర్ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రజలకు, అధికారులకు, నాయకులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. కంటికి కనిపించని కరోనా వైరస్‌తో పోరాడి మీకు మేమున్నాం అని కొండంత ధైర్యాన్ని ఇస్తూ హాస్పిటల్‌కు వచ్చే గ్రామీణ మహిళలకు సేవలు అందిస్తున్నామని చెప్పారు..

ఆరోగ్యవంతమైన తల్లి బిడ్డ కోసం ముందస్తు ప్లానింగ్...

మన దేశంలో మహిళల్లో దాదాపుగా 80శాతం మందిలో రక్తహీనత చాలా సాధారణం. ప్రెగ్నెన్సీని ముందే ప్లాను చేసుకునే మహిళకు ఐరన్ సప్లిమెంట్లు ఇవ్వడం ద్వారా కూడా తల్లి పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండేలా చూసుకునే అవకాశం ఉంది. గతంలో ఉన్న ఆహారపు అలవాట్లు ఎట్లా ఉన్నా గర్భం ప్లాన్ చేసుకున్నప్పటి నుంచి మహిళకు ఆరోగ్యకరమైన సమతుల హారాన్ని ఇవ్వడం, అందులో అన్ని పోషకాలు అందేలా కూరగాయలు, ఆకుకూరలు, తాజా పండ్లు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. ఇలాంటి జాగ్రత్తలతో కాబోయే తల్లి పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండడంతో పాటు చిన్నారికి తగినంత రోగ నిరోధక శక్తి సమకూరేల చూడటం జాగ్రత్తలు తీసుకోవడం వల్ల సమాజానికి మంచి మేలు కలిగించేందుకు ఆస్కారం ఉంది.

గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక శ్రద్ధ...

తమ హాస్పిటల్‌కు వచ్చే గర్భిణులకు ఎప్పటికప్పుడు తొమ్మిది నెలల పాటు ఏ విధంగా ఉండాలో వారికి ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇస్తూ కుటుంబ సభ్యులకు సైతం వివరించడం మా ప్రత్యేకత. నార్మల్ డెలివరీలు చేస్తూ వాటికి ప్రాధాన్యత ఇస్తూ గర్భ సంబంధిత వ్యాధులు, సంతానం లేని వారికి ప్రత్యేక చికిత్స వంటి సేవలు అందించటం అందించడం ద్వారా ఎంతో సంతోషం కలిగింది. ముఖ్యంగా హైరిస్క్ ప్రెగ్నెన్సీ కేసులు కూడా చేస్తున్నట్టు తెలిపారు.

సేవ చేయడం అదృష్టం...

ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నాం. ముఖ్యంగా మనిషిని దేవుడు సృష్టిస్తే.. అనారోగ్యం బారిన పడిన వారిని వైద్యులు రక్షిస్తున్నారు.. అలాంటి అదృష్టం మాకే దక్కింది. ప్రజలకు సేవ చేయడానికి వైద్యులు ఎల్లప్పుడు ముందుంటారు. కరోనా విపత్కర సమయాలలో సైతం రోగులకు సేవ చేసే అదృష్టం.. వెలకట్టలేనిది. కరోనా వైరస్ లక్షణాలు ఉన్నవారికి సేవ చేయడం కత్తి మీద సామే. ఏ చిన్న పొరపాటు జరిగిన తిరిగి మనకు సోకే ప్రమాదం ఉంది. అయినా సేవలు అందించడం ఎంతో గర్వంగా ఉంది. వైద్య వృత్తికి ఒక ప్రత్యేక రోజు ఉండడం ఎంతో సంతోషకరం.

ప్రజల ఆరోగ్యమే పరమావధిగా

ఊపిరి పోస్తున్న వైద్యులు

- నేడు జాతీయ వైద్యుల దినోత్సవం
- ప్రేమతో పలకరిస్తూ రోగికి ధైర్యం అందిస్తూ..

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రజల ఆరోగ్యమే పరమావధిగా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి తిరిగి ప్రాణం పోసే అరుదైన అవకాశం అందరికీ రాదు.. అది డాక్టర్లకు మాత్రమే సాధ్యం. రోగుల జీవితాల్లో వెలుగులు నింపే వారే వైద్యులు నాడి పట్టి రోగి దిగులును దూరం చేస్తారు. సేవ భావంతో పనిచేస్తూ ఎందరో వైద్యులు ప్రజల మన్ననలు పొందారు. యావత్ ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కరోనాతో పోరాడుతూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల ప్రాణాలను కాపాడుతూ నిస్వార్థపు సేవలు చేశారు .ప్రస్తుతం చేస్తున్నారు కూడా.. నేడు జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా నవ తెలంగాణ ప్రత్యేక కథనం...

ఎంతో ఇబ్బందిగా ఉంటేనే రోగులు ఆస్పత్రికి వస్తారు. వారిని ప్రేమతో పలకరిస్తే వైద్యుడిపై భరోసా కలుగుతుంది. వారు వాడే మందుల కంటే చూసే డాక్టర్‌పై నమ్మకం ఏర్పడితే సగం వ్యాధి దూరమైనట్లే. అప్పుడే ఆసుపత్రికి వచ్చిన రోగులు పూర్తి ఆరోగ్యవంతులుగా ఇంటికి వెళ్తారు. డాక్టర్లు పరీక్షించి రోగులకు ధైర్యం చెప్పాలి. అప్పుడే అతనికి ఏం కాదని నమ్మకం కలుగుతుంది. మనిషిని సృష్టించిన దేవుడి తర్వాత పునర్జన్మ ప్రసాదించే భగవంతుడిలా వైద్యుడిని భావిస్తారు.

నేను వస్త బిడ్డో సర్కారు దవాఖానాకు..

గతంలో సర్కారు దవాఖానాలకు వెళ్లేందుకు జంకె ప్రజలు నేడు వందల సంఖ్యలో వస్తున్నారు. పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి 30 పడకల నుండి 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ అయ్యి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అన్ని హంగులతో ముస్తాబై ప్రజలకు అత్యున్నత వైద్య సేవలు అందిస్తుంది. ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం నుండి 17.50 కోట్ల నిధులను ఎమ్మెల్యే మంజూరు చేయించి 2015 అక్టోబర్ 9న వంద పడకల దవఖాన నిర్మాణ పనులకు అప్పటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డితో శంకుస్థాపన చేయించారు.

నిర్మాణ పనులను సైతం త్వరితగతిన పూర్తి చేసేలా కృషి చేశారు. స్థానిక ఎమ్మెల్యే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి జీవన్‌రెడ్డి.. డయాలసిస్ సెంటర్ సైతం మంజూరు చేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక కాన్పులతో ప్రత్యేక గుర్తింపు పొందింది. డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రమేష్, ఆస్పత్రి సూపరింటెండెంట్ నాగరాజు, డాక్టర్ అమృత్ రామ్ రెడ్డి, అజయ్ వెంకటరమణ డాక్టర్ స్రవంతి గీతామాధురి, తదితరులు వైద్య సేవలు అందిస్తున్నారు. ఇతర వైద్య సిబ్బంది, అధికారుల అంకితభావం ఆర్మూర్‌లో ఎక్కువగా ప్రసవాలు జరగడం విశేషం. ఇతర డివిజన్‌లలో నుంచి సైతం కాన్పు కోసం ఇక్కడికి వస్తుండడం గమనార్హం...



ఎమ్మెల్యే ద్వారా ప్రశంసాపత్రం అందుకుంటున్న ఆరోగ్యకార్యకర్త

సీజనల్ వ్యాధులపై నిర్విరామ సేవలు..

మున్సిపల్ పరిధిలోని ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో మలేరియా మాసోత్సవాల సందర్భంగా ప్రత్యేక ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సాయి, హెల్త్ సూపర్వైజర్ రవీందర్, ఆరోగ్య కార్యకర్త జక్కుల మోహన్, ఆశ కార్యకర్తలు సైతం వర్షాకాలం ప్రారంభమైనందున ఖాళీ స్థలాలలో నీటి నిల్వలు ఏర్పడి దోమ లార్వా వృద్ధి చెంది మలేరియా డెంగ్యూ చికున్‌గున్యా ఫైలేరియా వంటి వ్యాధులపై అవగాహన కల్పిస్తూ అధికారులు, ప్రజాప్రతినిధులతో సైతం అవార్డులు అందుకున్నారు.

వైద్య వృత్తితో ఆత్మసంతృప్తి

- మహాలక్ష్మి పిల్లల ఆస్పత్రి వైద్యులు.. డా. హరికృష్ణ
- ప్రతి ఏటా సేవా కార్యక్రమాలు



నవతెలంగాణ-కంఠేశ్వర్

వైద్య వృత్తి ఆత్మ సంతృప్తినిస్తుందని మహాలక్ష్మి పిల్లల ఆస్పత్రి వైద్యులు.. డాక్టర్ హరికృష్ణ తెలిపారు. రైతు కుటుంబంలో పుట్టి వైద్యునిగా 14 ఏండ్లుగా వైద్య సేవలను అందిస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు వెల్లడించారు. డాక్టర్స్ డే పురస్కరించుకొని పలకరించగా నవతెలంగాణతో పలు విశేషాలు పంచుకున్నారు.

"వర్ని మండలం అనంతపూర్ తండాలో ప్రాథమిక పాఠశాలలో, జవహర్ నవోదయలో చదివాను. ఆ తరువాత ఉస్మానియా నిలోఫర్ ఆస్పత్రిలో వైద్యసేవలు అందించా. 2009లో జిల్లా కేంద్రంలో శ్రీ మహాలక్ష్మి పిల్లల ఆసుపత్రిని ప్రారంభించాను. 13 సంవత్సరాలుగా వైద్య సేవలతోపాటు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నాం. ప్రతి సీజన్లో చిన్నపిల్లల వ్యాధులపై అవగాహన కల్పిస్తూ తల్లిదండ్రుల్లో మనోధైర్యాన్ని నింపుతూ సుమారు 50 వరకు వైద్య శిబిరాలను నిర్వహించాం. ఉచితంగా మందులను సైతం పంపిణీ చేశాం. ఐదేళ్లుగా తల్లిపాల వారోత్సవాలు అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్నాం. పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, పాఠ్యపుస్తకాల పంపిణీ చేపడుతున్నాం. సేవా కార్యక్రమాలలో చాలా ఆనందాన్ని ఇస్తుంది. ప్రతి శుక్రవారం ఉచితంగా వైద్య సేవలను త్వరలో ప్రారంభిస్తామని అంతేగాక ప్రతి సంవత్సరం ఉచిత వైద్య సేవలు నిర్వహిస్తున్నాం. మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రణాళికలు సైతం సిద్ధం చేస్తున్నాం. పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలతోపాటు వ్యాధి బారిన పడిన వారికి తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాను. గత సంవత్సరం ఒక క్యాన్సర్ పేషెంట్ కు తన వంతుగా 10 వేల ఆర్థిక సహాయాన్ని సైతం అందించారు. ప్రజల్లో మమేకమై సేవా కార్యక్రమాలతో పాటు ఎవరికి అవసరం ఉన్నా తన వంతు సహకారం అందిస్తాను. చిన్న పిల్లల విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్న ఎమర్జెన్సీ సర్వీసు క్షణాల్లో అందిస్తున్నాను. నిజామాబాద్‌లోనే కాక సేవలను విస్తృత పరిచేందుకు ఇతర దేశాల వైద్యులతో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు పిల్లల విషయంలో పలు జాగ్రత్తలు తీసుకుంటున్నా. సూచనలను తల్లిదండ్రులకు పోస్టర్ రూపంలో విడుదల చేస్తున్నా" డాక్టర్స్ డే సందర్భంగా నిజామాబాద్ జిల్లా వైద్యులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.

డాక్టర్స్.. స్టెతస్కోప్ సైనికులు

-మొదటిపేజీ తరువాయి

వేలాది మందికి వైద్యసేవలు అందించారు. లక్షలాది మందిని ప్రభావితం చేశారు. ఆయన మహాత్మగాంధీకి వ్యక్తిగత ఫిజీషియన్‌గా పని చేశారు. బీసీ రాయ్ జ్ఞాపకార్థం వైద్యం, సైన్స్, ప్రజా వ్యవహారాలు, తత్వశాస్త్రం, కళలు, సాహిత్య రంగాల్లో విశేష సేవలు అందించిన ప్రముఖులను గౌరవించేందుకు ఆయన పేర జాతీయ అవార్డును 1976లో ప్రకటించారు.

వైద్యో నారాయణ హరి

సమాజంలో వైద్యులకు ప్రత్యేకమైన గౌరవం ఉంది. వైద్యో నారాయణ హరి అని వైద్యులను దేవుళ్ళతో సమానంగా కొలుస్తున్నారు. అమ్మ జన్మనిస్తే.. ఆరోగ్య సమస్యల నుంచి కాపాడి వైద్యులు పునర్జన్మని ఇస్తారు. ఏదైనా జ్వరం వస్తే డాక్టర్ దగ్గరికి పరుగెత్తుతాం, మరేదైనా ఆరోగ్య సమస్య అయినా ఆయన దగ్గరికే, యాక్సిడెంట్స్, ఏవైనా ప్రమాదాలు ఏ ఆరోగ్య సమస్యల నుంచైనా మనల్ని కాపాడేది వైద్యులు. కోవిడ్ మహమ్మారి లాంటి విపత్కర పరిస్థితుల్లో వైద్యుల సేవలు మరువలేనివి. తమ ప్రాణాలను లెక్కచేయకుండా మరీ రోగులను కాపాడారు. ఈ క్రమంలో కుటుంబాలకు దూరమయ్యారు. ఒంటరి జీవితాలు గడిపారు. కొంతమంది కోవిడ్ బారినపడ్డా.. కోవిడ్ వార్డుల్లో చికిత్సలు కొనసాగించారు. జిల్లాలో రెండో వేవ్‌లో చాలా మంది డాక్టర్లు కోవిడ్ బారినపడ్డారు. ఆక్సిజన్లు అందక రోగులు కండ్ల ముందే ప్రాణాలు కోల్పోతుంటే వైద్యులు తల్లడిల్లారు. అయినప్పటికీ.. ఏ ఒక్కరూ వెనక్కి తగ్గకుండా మహమ్మారి నుంచి జనాలను బయటపడేశారు.

వైద్యులపై దాడులు చేస్తే జైలుకే

కరోనా సమయంలో ప్రాణాలు తెగించి వైద్య సేవలు అందిస్తున్న వైద్యులపై దాడులు నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం పలు చర్యలకు శ్రీకారం చుట్టింది. వైద్యులపై దాడులు చేస్తే సంవత్సరం నుంచి ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించడంతో పాటు రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు జరిమానాలు విధించేందుకు అవకాశముంది. విధుల్లో ఉన్న వైద్యులకు భద్రత కల్పించ డంతో పాటు పలు చర్యలు చేపట్టాలని కేంద్రం.. రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశించింది. ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాల్లోని ఆసుపత్రులకు శిక్షణ పొందిన సిబ్బందితో పర్య వేక్షణ, సిసిటివి కెమెరాల ఏర్పాటు, అత్యంత వేగంగా స్పంది ంచే బృందాల ఏర్పాటు చేయాలని పేర్కొంది. అన్ని వసతు లతో కేంద్రీకృత కంట్రోల్ రూం, అవాంఛనీయ వ్యక్తుల ప్రవేశాలపై పరిమితి, దాడులకు పాల్పడిన వారిపై ఎఫ్ఐఆర్ నమోదు అయ్యేలా చూడాలని పేర్కొంది. ప్రతి ఆసుపత్రిలో, పోలీస్ స్టేషన్లలో వైద్యులను రక్షించే చట్టాన్ని ప్రదర్శించాలని తెలిపింది.

హైరిస్క్ అయినా..

సుఖ ప్రసవమే లక్ష్యం

- ఆదర్శంగా నిలుస్తున్న బాన్సువాడ మాతాశిశుఆరోగ్య కేంద్రం
- దేశంలోనే గుర్తింపు.. రాష్ట్రంలో ఏకైక ఆసుపత్రి
- 'బ్రెస్ట్ ఫీడింగ్ ఫ్రెండ్లీ అక్రిడేషన్ గ్రేడ్-1' సర్టిఫికెట్

కార్పొరేట్ దవాఖానాలకు ధీటుగా బాన్సువాడ పట్టణంలోని మాతా శిశుఆరోగ్య కేంద్రం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోంది. స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో.. బాన్సువాడ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్‌ప్రసాద్ కృషితో.. ప్రత్యేక గుర్తింపు పొందింది. ప్రతిష్ఠాత్మకమైన బ్రెస్ట్ ఫీడింగ్ ఫ్రెండ్లీ అక్రిడేషన్-గ్రేడ్-1 సర్టిఫికెట్‌ను సైతం మాతాశిశు ఆరోగ్య కేంద్రం పొంది ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది.



బాన్సువాడలో మాతాశిశు ఆరోగ్య కేంద్రం

నవతెలంగాణ-నసురుల్లాబాద్

బాన్సువాడ నియోజకవర్గంలోని 9 మండలాలతో పాటు మహారాష్ట్ర, కర్నాటక సరిహద్దు గ్రామాల నుంచి రోగుల సంఖ్య దినదినం పెరగడం, ఏరియా ఆసుపత్రిలో గర్భిణీలు, చంటి పిల్లల సంఖ్య పెరగడంతో ఇబ్బందిగా మారింది. ఈ తరుణంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక కృషి తీసుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో బాన్సువాడ పట్టణ కేంద్రంలో రూ.20 కోట్ల రూపాయలతో నూతన మాతా శిశుఆరోగ్య కేంద్రాన్ని 03.09.2021తేదీన మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, స్పీకర్ పోచారం శ్రీనివా స్‌రెడ్డి ప్రారంభించారు.

ఆస్పత్రి ఏర్పాటు జరిగిన రోజు నుంచి నిత్యం వందల సంఖ్యలో గర్భిణీలు ఈ కేంద్రానికి వస్తున్నారు. ప్రతి నెలా 350 నుంచి 400 వరకు సుఖ ప్రసవాలు చేస్తున్నారు. ఈ ఆస్పత్రిలో ప్రత్యేకంగా అప్పుడే పుట్టిన పిల్లలకు ముర్రుపాలు ఎలా తాగించాలి? వాటి ప్రయోజనాలు వివరిస్తూ బాలింతలకు చైతన్యం పరుస్తున్నారు. కామారెడ్డి జిల్లాలకు చెందిన గర్భిణులే కాకుండా ఇతర జిల్లాలకు చెందిన అనేక మంది హైరిస్క్ గర్భిణులు చివరి క్షణంలో బాన్సువాడ మాతా శిశు ఆసుపత్రిలో గైనకాలజీ వైద్యుల ప్రత్యేక వైద్య సేవల వల్ల ఎలాంటి ఇబ్బంది లేకుండా సుఖ ప్రసవం అవుతున్నారు. వైద్యులు, సిబ్బంది నిత్యం కాన్పుల విభాగంలో అందుబాటులో ఉండి గర్భిణులపై ప్రత్యేక దృష్టి సారించి సుఖప్రసవాలు చేస్తున్నారు. ఆసుపత్రిలో ప్రతిరోజూ ఓపీ వైద్య విభాగానికి 250 మందికి పైగా గర్భిణులు, గర్భసంబంధిత సమస్యలతో బాధపడుతున్నవారు చికిత్స కోసం వస్తున్నారు. ప్రతిరోజూ 10 నుంచి 20 కాన్పులు జరుగుతున్నాయి.

ప్రతిరోజూ వైద్య సేవలు..

బాన్సు వాడ మాతా శిశువు ఆసుపత్రి గైనకాలజీ వైద్య విభాగంలో సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజూ ఓపీ వైద్య విభా గంలో గర్భిణు లకు సేవలంది స్తున్నారు. అత్యవసర వైద్య సేవల కోసం వచ్చే గర్భిణులకు కాన్పుల విభాగంలో 24 గంటలూ వైద్య సేవలందిస్తున్నారు.

హైరిస్క్ అయినా సురక్షిత కాన్పే..

గైనకాలజీ వైద్యులు నిత్యం హైరిస్క్ కేసులను ధైర్యంగా ఎదుర్కొంటూ ఎంత పెద్ద మొత్తంలో రిస్క్ ఉన్నప్పటికీ సురక్షిత కాన్పే లక్ష్యంగా వైద్య సేవలందిస్తున్నారు. లక్షలాది రూపాయల ఖరీదు చేసే వైద్యసేవలన్నీ కూడా పూర్తి ఉచితంగా అందిస్తున్నారు. హెచ్ఐవీ, హెచ్‌సీవీ, టీబీ, గుండె సమస్య, ఇతర అనారోగ్య సమస్యలతో గర్భం ధరించి ప్రాణాపాయ స్థితిలో చికిత్స కోసం వచ్చే ప్రతి హైరిస్క్ కేసును చాలెంజ్‌గా తీసుకుంటూ ఎంతో మంది పేద తల్లుల ముఖంలో ఆనందం వెల్లివిరిసేలా చేస్తున్నారు.

దేశంలోనే ఆదర్శ ఆసుపత్రిగా గుర్తింపు..

ప్రతిష్ఠాత్మకమైన బ్రెస్ట్ ఫీడింగ్ ఫ్రెండ్లీ అక్రిడేషన్-గ్రేడ్-1 సర్టిఫికెట్ ఇచ్చారు. ప్రారంభించిన ఏడాదిన్న రలోనే బాన్సువాడ మాతా-శిశు ఆసుపత్రికి బ్రెస్ట్ ఫీడింగ్ ఫ్రెండ్లీ అక్రిడేషన్ గ్రేడ్ రావడం పట్ల స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ అక్రిడేషన్‌కు ఎంపికైన బాన్సు వాడ ఎంసీహెచ్ భారతదేశంలోని మొదటి తెలంగాణ ప్రభుత్వ ఆసుపత్రి కావడం మన గర్వకారణం. ఈ అవార్డు రావడానికి కృషి చేసిన ఆసుపత్రి సూపరింటెండెంట్, డాక్టర్లు, నర్సులు, ఆయాలు, ఏఎన్ఎంలు ఇతర సిబ్బందికి నియోజకవర్గ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

ప్రయివేటు చేతులెత్తేస్తే.. ప్రభుత్వ వైద్యులు రక్షించారు..

బాన్సువాడకు చెందిన శ్రీలక్ష్మికి వివాహమై ఏడేండ్లు గడిచింది. సంతానం లేకపోవడంతో స్థానికంగా ఓ ప్రైవేటు వైద్యశాలలో ప్రత్యేక చికిత్స తీసుకుంది. సదరు వైద్యులు కాన్పు సమయానికి కడుపులో ట్విన్స్ ఉన్నారని, కాన్పు కష్టమని చేతులెత్తేశారు. లక్ష్మిని బాన్సువాడ ఆసుపత్రికి తీసుకురావడంతో వైద్యులు ప్రత్యేక వైద్య సేవలందించి సుఖ ప్రసవం చేశారు. సంతానం కోసం రూ.లక్షలు ఖర్చు పెట్టినా, ప్రైవేటు వైద్యులు ప్రాణాపాయ స్థితిలో చేతులెత్తేస్తే.. ఎంసీఎచ్ వైద్యులు అభయమిచ్చి కాన్పుచేశారని వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

మెరుగైన వైద్యం అందిస్తున్నాం..

మాతా శిశు సంరక్షణే ధ్యేయంగా పని చేస్తున్నాం. బాన్సువాడ ఎమ్మెల్యే, రాష్ట్ర శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో అన్ని హంగులతో కొత్త ఆసుపత్రి నిర్మించారు. గర్భిణులకు అన్నిరకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేయడంతో పాటు, అత్యంత క్లిష్టమైన కాన్పులు సైతం ప్రతిరోజూ చేస్తున్నాం. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మాతా శిశు సంరక్షణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం, ఎంసీహెచ్ (మాతాశిశు సంరక్షణ వార్డు) నిర్మాణంతో కార్పొరేట్ కంటే మరింత ధీటుగా గర్భిణులకు ప్రత్యేక వైద్య సేవలు అందుతున్నాయి. **- డాక్టర్, శ్రీనివాస్‌ప్రసాద్, బాన్సువాడ ఆసుపత్రి సూపరింటెండెంట్**

అందరూ ఆరోగ్యంగా ఉండాలి



బాన్సువాడ నియోజకవర్గం ప్రజల ఆరోగ్యమే లక్ష్యం. ప్రజా ఆరోగ్యం కొరకు 1997లో 10 కోట్లతో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఏర్పాటు చేశాం. బాన్సువాడ ఆసుపత్రిలో గర్భిణీలు, బాలింతల సంఖ్య పెరగడంతో ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో మరో 20 లక్షలతో మాతాశిశు సంరక్షణ ఆసుపత్రిని ఏర్పాటు చేసి తల్లి పిల్లలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నాం. బాన్సువాడ ఏరియా ఆస్పత్రిలో మానసిక ఆరోగ్య కేంద్రంతో పాటు వయోవృద్ధుల ఫిజియోథెరపీ మంజూరు చేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు. ఈ రెండు కేంద్రాలను బాన్సువాడలో ఏర్పాటు చేసుకోవడం మంచి శుభ పరిణామం. **- స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి**

పేషెంట్లు నేరుగా వైద్యులను సంప్రదించాలి

హాస్పిటలకు వచ్చే పేషెంట్లు మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా వైద్యులను సంప్రదించాలని సీనియర్ వైద్యులు, కోర్ కమిటీ మెంబర్, ఐఎంఏ బాధ్యులు డాక్టర్ జె శివరాజ్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా నవ తెలంగాణతో మాట్లాడుతూ.. రోగుల జీవితాల్లో వెలుగులు నింపే వారే వైద్యులు నాడి పట్టి రోగి దిగులును దూరం చేస్తారని అన్నారు

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జె. శివరాజ్

నవతెలంగాణ-ఆర్మూర్

చిన్నపిల్లలు, పెద్దవారు వర్షాకాలం సమయంలో జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని, నిర్లక్ష్యం వహిస్తే వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. చిన్న పిల్లల్లో దగ్గు, జలుబు ఎక్కువగా ఉన్నట్లయితే తక్షణమే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. పిల్లలకు పోషకాహారం పెట్టాలని చెప్పారు. నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజల కోసం వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.

ఒత్తిడిని తగ్గించుకుంటే ఆరోగ్యానికి మేలు..

ఒత్తిడిని తగ్గించుకుంటే వ్యాధులు దరిచేరే అవకాశం ఉండదు. అందువల్లే బిపి షుగర్ వ్యాధులతో పాటు హార్ట్ ఎటాక్ వస్తుంది. వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి హార్ట్ ఎటాక్ వస్తుందంటే ప్రధానంగా వారిలో ఒత్తిడే కారణం. గతంతో పోలిస్తే లైఫ్ స్టైల్ మారింది. ఆహారపు అలవాట్లు మారాయి. ప్రతి నిత్యం వ్యాయామం చేయాలి. ఆరోగ్యవంతమైన దేశాన్ని నిర్మించాలంటే అందరికీ మేలైన వైద్య సేవలు అందాలి.

అంకితభావం ఎంతో అవసరం..

వైద్య వృత్తిలో అంకితభావం ఎంతో అవసరం.



సేవ దృక్పథం ఉంటేనే ఈ రంగంలో గుర్తింపు ఉంటుంది. వైద్యులు అందుబాటులో ఉంటే రోగులకు అదే 10 వేలు. నిస్వార్థంతో సేవా నిరతి కలిగి ఉంటే ఆ వైద్యుడిని నారాయణుడితో సమానంగా భావిస్తారు. రోగులకు సేవ చేయడం అదృష్టంగా భావించాలి.

నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం

- తిరుమల హాస్పిటల్ డాక్టర్ బి.అమర్

నవతెలంగాణ-ఆర్మూర్



నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ప్రముఖ ఆర్థో వైద్యులు డాక్టర్ అమర్‌బాబు తెలిపారు. పట్టణంలోని మామిడిపల్లి చౌరస్తా తిరుమల హాస్పిటల్‌లో ఆర్థో వైద్యునిగా సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఫాస్ట్ ఫుడ్, చిరుతిళ్లు తినడం మానుకోవాలని, పొట్టుతో ఉండే ముడి పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, పీచు పదార్థాలు తీసుకోవాలని, 40 సంవత్సరాలు దాటిన తర్వాత ఆర్థోకు సంబంధించి నొప్పులు ప్రారంభం అవుతాయని, దీంతో పాలు, ఆకుకూరలు ముఖ్యంగా డ్రై ఫ్రూట్స్ ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజల కోసం వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని, ఆర్థిక పరిస్థితి బాగాలేని ప్రజలకు తమ హాస్పిటల్‌లో సేవా దృక్పథంతో సైతం వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.

శ్రీ తిరుమల హాస్పిటల్
(MULTISPECIALITY)
కెనరా బ్యాంక్ ఎదురుగా, మామిడిపల్లి 'X' రోడ్,
ఆర్మూర్. ఫోన్: 08463-223440




డా॥ శ్రీదేవి వడ్లమూడి
MBBS, DGO
గైనకాలజిస్ట్, ఇన్‌ఫెర్టిలిటి స్పెషలిస్ట్, లాపరోస్కోపిక్ సర్జన్

అన్ని రకములైన గైనకాలజీ, లాపరోస్కోపిక్ మరియు జనరల్ సర్జరీలు చేయబడును. సంతానం లేని వారికి ప్రత్యేక చికిత్స కలదు.

డా॥ అమర్ బాబు బొనికె
MBBS, DNB (Ortho)
Joint Replacement Specialist

కీళ్ళ మార్పిడి, విరిగిన ఎముకలు అత్యాధునిక పద్ధతుల ద్వారా ఆపరేషన్ చేసి అతికించబడును. చెవి, ముక్కు గొంతు ఆపరేషన్లు & చికిత్స చేయబడును.

శ్రీ మెడికల్స్ / సునయన ఫార్మసీ

నాతోటి డాక్టర్లకు మిత్రులకు శ్రేయోభిలాషులకు
డాక్టర్స్ డే శుభాకాంక్షలు...



శ్రీ మహాలక్ష్మి పిల్లల ఆసుపత్రి
Ph : 75697 60851 / 62815 43352
PICU NICU
డా॥ జి. హరికృష్ణ
పిల్లల వైద్యనిపుణులు

చందూర్ మండల ప్రజలకు, డాక్టర్లకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
శ్రీ బాలాజి క్లినిక్ డా. కె శ్రీనివాస్ రావు సిండె
చందూర్ ప్రైవేట్ మెడికల్ & ప్రాక్టీషనర్
భవాని మెడికల్ & జనరల్ స్టోర్స్
SBI బ్యాంక్ దగ్గర, మెయిన్ రోడ్, చందూర్

అధికారులకు అనధికారులకు ప్రజాప్రతినిధులకు, వైద్యులకు, ప్రజలకు
డాక్టర్స్ డే శుభాకాంక్షలు..





డా॥జొన్నల రాజు మండల అధ్యక్షులు
డా॥ బీరరాజు గౌరవ అధ్యక్షులు
డా॥గౌతం వేంకటేశం (P.M.P)
ఉపాధ్యక్షులు రాజు
ప్రధన కార్యదర్శి చంద్రశేఖర్
సహాయ కార్యదర్శి రామరావ్
కోశాధికారి రషిద్
కార్యవర్గ సభ్యులు
రాజేంద్రర్ బాస్కర్ రంగచారి మోబిన్ మదుసుదన్ రాజు తిరుపతి
శ్రీ వీర భద్ర క్లినిక్ లింగంపేట్, జిల్లా కామారెడ్డి
ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్

బిచ్కుంద ప్రజలకు, డాక్టర్లకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
PMP అసోసియేషన్-బిచ్కుంద
కామారెడ్డి జిల్లా

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
SRI VENKATESHWARA
SV NEURO HOSPITAL
Old Balaji Nursing Home Building, Opp: M.M. Court,
Ambedkar Chowrasta, Armoor. Cell: 9705910404, 8328469901



డాక్టర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రజలకు, అధికారులకు, నాయకులకు
డాక్టర్స్ డే శుభాకాంక్షలు..



డా॥ రాజన్ ఇంగోలే
MD. DM. (Neurology)
నరాల & వెన్నుపూస వైద్యనిపుణులు

డా॥ సంకేత్ అబ్బ
M.B.B.S.
క్రిటికల్ కేర్ & ఐసియు ఇంఛార్జ్

మా ఆసుపత్రి ప్రత్యేకతలు:
✤ పక్షవాతము ✤ మూర్ఛ వ్యాధి ✤ తల నొప్పి ✤ మెడ & నడుము నొప్పి ✤ కండరాల & నరముల బలహీనత ✤ తూలు వాతము ✤ మూతి పక్షవాతము ✤ స్పృహ తప్పుట ✤ తలకు దెబ్బ ✤ నడకకు సంబంధించిన వ్యాధులు ✤ నిద్రకు సంబంధించిన వ్యాధులు

FROM MANAGEMENT :
SRI VENKATESHWARA SV NEURO HOSPITAL - ARMOOR

డాక్టర్స్ డే శుభాకాంక్షలు!
వ్యాయామం చేయండి.. ఆరోగ్యంగా ఉండండి..
మీ శ్రేయోభిలాషి..
ఆర్మూర్



జిల్లా ప్రజలకు, డాక్టర్లకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషి-ఆర్మూర్

శ్రీ క్రిష్ణ హాస్పిటల్
Cell.No 9014599543
పద్మాజివాడి 'x' రోడ్, మీ సేవ క్రింద మం,సదాశివనగర్ జి.కామారెడ్డి.
24/7 Emergency Services
MBBS అర్హత కలిగిన వైద్యులచే చికిత్సలు అందించబడును.
మా ప్రత్యేకతలు
చిన్న పిల్లలకు ప్రత్యేకంగా చూడబడును.
*షుగర్ *బి.పి *థైరాయిడ్ *టైఫాయిడ్ *మలేరియా *డేంగ్యూ *కీళ్ళనొప్పులు *పక్షవాతము *ఫిట్స్ *గుండె జబ్బులు *తలనొప్పులు *టి.బి. *దమ్ము *అల్సర్ వ్యాదులు *నరాల బలహీనత మరియు అన్నిరకాల వ్యాదులకు చూడబడును.
24 గం॥ వైద్య సదుపాయం కలదు..
శ్రీ క్రిష్ణ మెడికల్ & జనరల్ స్టోర్ / శ్రీ క్రిష్ణ డయాగ్నొస్టిక్ సెంటర్
ఇచ్చట అన్నిరకాల రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు చేయబడును.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
కష్టాలను, సమస్యలను అధిగమిస్తూ నిజామాబాద్ జిల్లా ప్రజలకు, మెరుగైన వైద్య సేవలు అందిస్తూ అహర్నిశలు కృషి చేస్తున్న తోటి వైద్యులకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు
డాక్టర్స్ డే శుభాకాంక్షలు



బి.మహంత్‌గౌడ్
పెర్కిట్, ఆర్మూర్

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
తోటి డాక్టర్ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రజలకు, అధికారులకు మరియు నాయకులకు
డాక్టర్స్ డే శుభాకాంక్షలు..
Dr. ANIL KUMAR (Superintendent)
Dr. SHRUTHI
Dr. GAYATHRI
Dr. SRIKANTH
Dr. RAKSHITHA REDDY
మరియు ఆసుపత్రి సిబ్బంది
కమ్యూనిటి హెల్త్ సెంటర్, బాల్కొండ

జిల్లా ప్రజలకు ప్రజా ప్రతినిధులకు, వైద్యులకు, శ్రేయోభిలాషులకు
డాక్టర్స్ డే శుభాకాంక్షలు..




డా॥వి. సౌమ్య లత
BDS
డా॥ వినోద్ కుమార్
MDS. Cell:8499881108
BHEEMRAJ HOSPITAL
సర్జికల్, మెటర్నిటి & జనరల్
Smile Care Dental Hospital
Godown Road, Kamareddy
మెన్‌రోడ్, లింగంపేట్(మం॥) జి॥ కామారెడ్డి
Ph : 08465-271255, Cell: 9493932444, 9666725544

పోడు రైతులకు పట్టాలు పంపిణీ పట్ల హర్షం

నవతెలంగాణ-జుక్కల్

పోడు రైతులకు ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేయడం పట్ల జుక్కల్ మండల ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. పట్టాలు పొందిన రైతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. జుక్కల్ మండలంలోని పలు గ్రామాల రైతులకు పెద్దకొడప్‌గల్‌లో పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల నాయకుడు నీలుపటేల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో నాలుగు లక్షల మంది పోడురైతులకు ప్రభుత్వం లక్షల ఎకరాలు పోడు భూమి పంపిణీ చేసి పట్టాలు ఇవ్వడం, వాటికి రైతుబంధు కూడా వారి ఖాతాలో జమ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ సాయాగౌడ్, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగ విద్యార్థులకు ఫిజియో థెరపీ పరీక్షలు

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని భవిత సెంటర్లో విద్యనభ్యసిస్తున్న 10 మంది వికలాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ పరీక్షల శిబిరాన్ని శుక్రవారం నిర్వహించినట్లు డాక్టర్ విశాలాక్షి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగవైకల్యముతో బాధపడుతూ విద్యానభ్యసిస్తున్న వికలాంగులకు ఫిజియోథెరపీ పరీక్షల వల్ల అవయవాల దృఢత్వముతో శారీరక సౌలభ్యం కలుగుతుందని, అందుకుగాను విద్యార్థుల తల్లిదండ్రులు క్రమం తప్పకుండా, ఫిజియోథెరపీ పరీక్షలతోపాటు, చిన్న చిన్న యోగాసనాలు, వ్యాయామం చేయించాలని వికలాంగుల తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కమల్ కిషోర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోడుభూములకు పట్టాలతో దశాబ్దాల సమస్యకు పరిష్కారం

- ఇక సాగు చేస్తే ఎవరూ అడ్డుకోరు
- పట్టాలు రానివారికి మరోసారి సర్వే చేయించి ఇస్తాం
- పోడుదారులందరి ఇక రైతుబంధు, రైతుబీమా, కరెంట్ కనెక్షన్
- పోడు పట్టాల పంపిణీలో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి
- ఇక నుంచి కొత్తగా పోడు కొడితే కఠిన చర్యలు


స్పీకర్‌కు, డీసీసీబీ చైర్మన్‌కు గజమాలతో సత్కారం

నవతెలంగాణ-బాన్సువాడ(నసురుల్లాబాద్)

'పోడు పట్టాలు కఠినమైన సమస్య. గతంలో వానాకాలం వచ్చిందంటే భూమి దున్నడానికి వెళ్ళే రైతులు, అటవీశాఖ సిబ్బంది మధ్య ప్రతినిత్యం గొడవలు జరిగేవి. వాటన్నింటికి ఫుల్ స్టాప్ పెడుతూ నేటితో ఈ పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని' స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నేటి నుంచి మీరు భూమికి హక్కుదారులని, ధైర్యంగా సాగు చేసుకొని పంటలు పండించుకోవాలని చెప్పారు. బాన్సువాడ నియోజకవర్గం పరిధిలోని బంజారాలకు పోడు భూముల పట్టాలను శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు గాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ మృతికి సంతాపం తెలుపుతూ సభలో రెండు నిమిషాలు మౌనం పాటించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన స్పీకర్ పోచారం.. బంజారాలు, బంజారా బాల , బాలికలు చేసిన సాంప్రదాయ నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా లబ్దిదారులను ఉద్దేశించి స్పీకర్ పోచారం మాట్లాడారు. 'రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల ప్రకారమే శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులకు పట్టాలు అందుతున్నాయి. దశాబ్దాల సమస్యకు పరిష్కారం చూపుతూ పోడు భూములకు పట్టాలను ఇప్పించిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బాన్సువాడ నియోజకవర్గంలో రెవెన్యూ, అటవీశాఖ అధికారులతో గత మూడు సంవత్సరాలుగా నిత్యం అనేక సమావేశాలు ఏర్పాటు చేసి, సర్వేలు చేయించి, అర్హులైన బంజారాల లిస్ట్ తయారు చేయించాను. బాన్సువాడ నియోజకవర్గం పరిధిలో 2100 మంది గిరిజనులకు సుమారు 4000 ఎకరాలకు పోడు పట్టాలు అందజేస్తున్నాం. ఇంకా ఎవరికైనా పట్టాలు రాకపోతే సర్వేలు చేయించి అర్హులకు పట్టాలను అందజేస్తా'మని వెల్లడించారు.

'ఎటువంటి పైరవీలు, సిఫారసులు లేకుండా అర్హులైన బంజారాలకు పట్టాలు అందుతున్నాయి. ఈ భూములకు ఇతర రైతులకు లాగానే రైతుబంధు వస్తుంది, రైతులకు రైతుబీమా అమలు చేస్తారు. పండిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి పాస్ బుక్ ద్వారా అర్హత లభిస్తుంది. బోర్లు వేసుకొని కరెంటు కనెక్షన్ తీసుకోవచ్చు. బంజారాలు కష్టించే రైతులు. చెమటోడ్చి మంచి పంటలు పండిస్తారు. ఈరోజు అందజేస్తున్న ఈ నాలుగు వేల ఎకరాల భూముల విలువ వెయ్యి కోట్లకు పైగా ఉంటుంది. 2005 కంటే ముందు అటవీ భూములలో సాగులో ఉన్న గిరిజనులకు పట్టాలు అందజేయాలని కేంద్ర చట్టంలో ఉన్నది.పర్యావరణం బాగుండి, వర్షాలు మంచిగా కురవాలంటే వృక్షాలు ఉండాలి. ఇకనుంచి కొత్తగా చెట్లు నరకకుండా అడవులను కాపాడుకోవాలని' సూచించారు.


హాజరైన గిరిజనుల మహిళలు

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత గిరిజనులకు రిజర్వేషన్లను 6 నుండి 10 శాతానికి పెంచారని, ఇప్పటి వరకు రూ. 1306 కోట్లతో 1,55,000 మందికి కళ్యాణలక్ష్మీ అందజేసినట్టు తెలిపారు. 2014 తరువాత 3.5 లక్షల మంది గిరిజన లబ్దిదారులకు 4,500 కోట్ల ఆసరా పెన్షన్లు అందాయని తెలిపారు. బాన్సువాడ నియోజకవర్గంలోని వర్ని మండలంలో నిర్మిస్తున్న సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణంతో 30 తాండాలలోని బంజారాలకు లబ్ది చేకూరనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, బాన్సువాడ, బోధన్ ఆర్డీవోలు రాజాగౌడ్, రాజేశ్వర్, జిల్లా రైతుబంధు అధ్యక్షుడు డి అంజిరెడ్డి, బాన్సువాడ ఎంపీపీ దొడ్ల నీరజావెంకట్రాంరెడ్డి, నియోజకవర్గం పరిధిలోని మండల, గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, బంజారా నాయకులు బద్యానాయక్, మోహన్ నాయక్, సంగ్రామ్ నాయక్, పాల్యా విఠల్, హరిదాసు మరియు పెద్ద ఎత్తున పాల్గొన్న బంజారా మహిళలు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

నేడు గ్రూప్-4

- పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



నవతెలంగాణ-కామారెడ్డి(తాడ్వాయి)

గ్రూప్ -4 పరీక్షకు సర్వం సిద్ధమైంది. నేడు(శనివారం) నిర్వ హించనున్న పరీక్షలకు కామారెడ్డిజిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 40 కేంద్రాల్లో 16,101 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారు. ఇందుకోసం జిల్లా యంత్రాంగం పకడ్బందీగా చర్యలు చేపట్టింది.

గ్రూప్-4 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు కలెక్టర్ జితేశ్ వి పాటిల్ పలు సూచనలు చేశారు. అభ్యర్థులు ముందుగా ఓఎంఆర్ షీట్ పై ఉన్న సూచనలు చదవాలని చెప్పారు. 'బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్నుతో మాత్రమే బబ్లింగ్ చేయాలి. పెన్సిల్, ఇంక్ జల్ పెన్నుతో చేస్తే ఓఎంఆర్ షీట్ చెల్లదు. ఓఎంఆర్ బబ్లింగ్‌లో ఎలాంటి పొరపాట్లు చేయకూడదు. హాల్ టికెట్ నెంబర్, ప్రశ్నపత్రం నెంబర్ సక్రమంగా నమోదు చేయాలి. ప్రశ్న పత్రంలో 150 ప్రశ్నలను సక్రమంగా ఉన్నాయా లేదా అని చూసుకోవాలి. 150 ప్రశ్నలు లేకపోతే వెంటనే ఇన్విజిలేటర్ కు సమాచారం అందించాలని' తెలిపారు. పరీక్షల్లో ప్రతి అరగంటకోసారి బెల్ మోగుతోందని, చివరి ఐదు నిమిషాలను సూచిస్తూ వార్నింగ్ బెల్ మోగుతుందని పేర్కొన్నారు. దీనికి అనుగుణంగా అభ్యర్థులు పరీక్ష రాయాలని సూచించారు. ఓఎంఆర్ షీట్ పైన వైట్నర్, ఎరేజర్, చాక్ పౌడర్, బ్లేడ్ వివిధ రకాల ట్యాంపరింగ్‌కు పాల్పడితే ఆ ఓఎంఆర్ షీట్ చెల్లదని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో ఇతరులతో మాట్లాడటం, ఇతరులను ఇబ్బందులకు గురి చేయరాదని చెప్పారు. పరీక్ష ముగిసిన తర్వాత అభ్యర్థులు ఓఎంఆర్ షీట్ అప్పజెప్పిన అనంతరం ఎడమ చేతి బొటనవేలు ముద్ర ఇవ్వాలని సూచించారు.

పరిమితికి మించి ఎక్కించుకోవద్దు

- స్కూల్ బస్సులను తనిఖీ చేసిన పోలీసులు
- నవతెలంగాణ కథనం ఎఫెక్ట్

నవతెలంగాణ-మోపాల్


బస్సులను తనిఖీ చేస్తున్న ఎస్ఐ, పోలీసులు

పలు ప్రయివేటు, కార్పోరేట్ స్కూల్స్ వారు తమ బస్సుల్లో పిల్లలను పరిమితికి మించి ఎక్కించుకుంటూ ప్రమాదకరంగా స్కూళ్‌కు తీసుకెళ్తున్న తీరుపై ఈ నెల 21వ తేదీనా నవతెలంగాణలో ప్రచురితమైన కథనం పట్ల పోలీసులు స్పందించారు. మోపాల్ మండల పరిధిలోని 22 స్కూల్ బస్సులపై ఎస్సై మహేష్ ఆధ్వర్యంలో శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ప్రతి స్కూల్ బస్సులను క్షుణ్ణంగా పరిశీలించి పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్నారా అని పరిశీలించారు. బస్సు పత్రాలు, ఫిట్‌నెస్ పరిశీలించారు. నిబంధనలు పాటించని 12 బస్సులపై రూ.11,500 జరిమానా విధించారు. పలువురికి తొలి హెచ్చరికగా వదిలేశారు. బస్సుల్లో మితిమీరి విద్యార్థులను తరలిస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి


అయిల్ మిల్లును ప్రారంభిస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-వర్ని(చందూర్)

మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర వీఓఏలో పీఎంఎఫ్ఎంఈ లోన్ ద్వారా పసుపు, కారం, మసాలా, ఆయిల్ గ్రౌండ్ చేసే ఆయిల్ మిల్లును అధికారులతో కలిసి సర్పంచ్ కర్లం సాయరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ లావణ్య రాంరెడ్డి, ఏపీడీ మధుసూధన్, డీపీఎం మారుతి, ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ లక్ష్మీనారాయణ, ఏపీఎం రవి, అధ్యక్షులు జ్యోతి, విజయలక్ష్మి, దూస్గాం రాణి, గ్రామ సంఘం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లకు వేలం


వేలం వేస్తున్న అధికారులు

నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద మండలంలోని ఖత్గాం, షెట్లూర్, హజ్గుల్, పుల్కల్ గ్రామాల మంజీర పరివాహక ప్రాంతం నుంచి రాత్రి సమయాల్లో అనుమతులు లేకుండా ఆదివారం అక్రమ ఇసుక రవాణా చోదకులు ఇసుక రవాణా చేస్తుండగా రెవెన్యూ అధికారులు ఆదివారం రాత్రి పుల్కల్ గ్రామానికి చెందిన ఐదు ట్రాక్టర్లు పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించగా పోలీసులు కేసు నమోదు చేశారు. పై అధికారుల ఆదేశాల మేరకు పట్టుకున్న ట్రాక్టర్లలోని ఇసుకను శుక్రవారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సాయిబాబా వేలం నిర్వహించగా 2000 రూపాయల చొప్పున 5 ట్రాక్టర్లకు పదివేల రూపాయలు ఇసుక వేలంలో రాగా ప్రభుత్వ ఖజానాలో జమ చేయనున్నట్టు ఆర్ఐ తెలిపారు. వారి వెంట ఎస్సై శ్రీధర్‌రెడ్డి రెవెన్యూ సిబ్బంది ప్రజలు ఉన్నారు.

ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాల పండుగ

నవతెలంగాణ-వేల్పూర్

వేల్పూర్ మండల లక్కొర గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లికి బోనాల పండుగను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. కులస్తులు ఇంటింటికీ బోనాలు తీసి డప్పు చప్పుల్ల మధ్య డీజే పాటలతో ఊరేగింపు నిర్వహించారు. సందర్భంగా ముదిరాజ్ సభ్యులు మాట్లాడుతూ, గ్రామంలో ప్రతి సంవత్సరము తొలి ఏకాదశి అనంతరం శుక్రవారం రోజున గ్రామంలో బోనాల పండుగ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ శ్రీధర్, టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు బైరి సంపత్ ముదిరాజ్ జిల్లా అధ్యక్షుడు, వేల్పూర్ ముదిరాజ్ మండల అధ్యక్షుడు నవీన్, సంఘం అధ్యక్షుడు నరేష్, సభ్యులు ఆర్మూర్ లక్ష్మణ్, మోహన్, సుధాకర్ పాల్గొన్నారు

మళ్లీ గెలిపిస్తే.. పల్లెల్లో పనివాడిలా పనిచేస్తా

- కాంగ్రెస్, బీజేపీ నాయకులకు
- నియోజకవర్గంలో తిరిగే అర్హత లేదు
- ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

నవతెలంగాణ-నందిపేట్


పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో గ్రామాల్లో సంతోషం వెల్లి విరుస్తోందని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. మరోసారి తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే పనివాడిలా పనిచేస్తానని అన్నారు. నమస్తే నవనాథపురం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కౌల్‌పూర్ గ్రామంలో పర్యటించి పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమల్లో పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి ఉదయం గ్రామానికి వచ్చిన జీవన్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి శాలువాతో గ్రామస్తులు పలుకుల సంఘాలు, ప్రజాసంఘాల పెద్దలు ఎమ్మెల్యేను సత్కరించారు. ఎమ్మెల్యే ప్రతి ఒక్కరిని పేరు పేరునా పలకరిస్తూ ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తనను మళ్ళీ గెలిపించాలని గెలిపిస్తే ప్రతి పల్లెల్లో జీతగాడీలా పనిచేస్తానన్నారు. కాంగ్రెస్, బిజెపి నాయకులకు ప్రజలకు ఏం చేశారని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలంతా సారు కారు కెసిఆర్ టిఆర్ఎస్ వైపే ఉన్నారని అన్నారు. తెలంగాణ వస్తే ఏమస్తది అంటే ఇయ్యల్ల కౌల్‌పూర్ గ్రామ పంచాయతీగా ఏర్పడిందని అన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కృషి తోనే అనేక గ్రామాలు పంచాయ తీలుగా మరాయన్నారు. కౌల్ పూర్ గ్రామంలో అభివృద్ధి పనులకు సుమారు రూ. 2 కోట్లు వెచ్చించి అనేక కార్యక్రమాలు చేశామన్నారు. రైతు బంధు ద్వారా ఈ ఒక్క గ్రామంలోనే లబ్దిదారులకు రూ.5 కోట్ల వరకు ఇచ్చామన్నారు. రైతు బీమా ద్వారా ఇప్పటివరకూ ముగ్గురు లబ్ధిపొందారని తెలిపారు. అనంతరం నూతన గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ చేశారు. రైతుఫారంలో చేపడుతున్న ఎస్సి ఫంక్షన్ హల్ పనులు పరిశీలించారు. దళిత కోసం ఎకరాం న్నర భూమిలో కళ్యాణ మండపం పనులు చురుగ్గా కొనసాగుతున్నాయని దీంతో పాటు అదనంగా భోజన శాల ఇస్తానని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో దళిత సమాజమంతా ఎమ్మెల్యే వైపే ఉంటామని దళిత సంఘ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాకిడి సంతోష్ రెడ్డి ,వైస్ ఎంపీపీ దేవేందర్ ,పి ఏ సి ఎస్ చైర్మన్ సుదర్శన్, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెల్మల్ రాజన్న ,స్థానిక సర్పంచ్ సక్కుబాయి గబ్బర్ సింగ్ ,ఉపసర్పంచ్ అశోక్, నాగరావు,గాదరి రాజు,గబ్బర్ సింగ్, పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరగాళ్ల గుట్టు రట్టు

- శ్రీనగర్‌లో సీసీ కెమెరాలు ప్రారంభించిన ఏసీపీ ఎం. కిరణ్ కుమార్


సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఏసీపీ

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

నేరాల నియంత్రణలో సిసి కెమెరాలు ఎంతో కీలకం అని, ఆయా గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న సిసి కెమెరాలు నేరగాళ్ల గుట్టును రట్టు చేయడంలో ఎంతో దోహదపడుతున్నాయని ఏసీపీ ఎమ్. కిరణ్ కుమార్ తెలిపారు. సీసీ కెమెరాల వలన ఇప్పటివరకు ఎన్నో దొంగతనాలకు పాల్పడిన నేరగాళ్లను, కిడ్నాప్ కేసులో నిందితులను ఎంతో సులువుగా పట్టుకున్నట్టు తెలిపారు. నిజామాబాద్ రూరల్ మండలంలోని శ్రీనగర్ గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా దాదాపు 27 సి.సి కెమెరాలు కొనుగోలు చేయగా వాటిని ఏసీపీ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనరద్దీగల ప్రదేశాలలో, బస్టాండ్, చౌరస్తాలలో మొదలగు ప్రాంతాలలో ప్రతీ ఒక్కరు సి.సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అలా చేయడం వలన నేరాలు నియంత్రించవచ్చని చెప్పారు. నేరం జరిగిన తర్వాత బాధపడేబదులు ముందుగానే సి.సి కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరం జరగదని ఒక్క సి.సి కెమెరా 100 మంది పోలీస్ సిబ్బందితో సమానం అన్నారు. మహిళలపై జరిగే ఘటనల్లో నిందితులను గుర్తించడంలో సిసి కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయని, శ్రీనగర్ గ్రామాభివృద్ధి కమిటీ మరియు గ్రామస్థుల సహకారం తో ఏర్పాటు చేసినందులకు ఎంతో సంతోషకరం అని అన్నారు. శ్రీనగర్ గ్రామంలో దాదాపు 27 సి.సి కెమెరాలు ఏర్పాటు చేసుకున్న గ్రామస్తులను అభినందించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో సురక్షితమైన భద్రతా కోసం పోలీస్ శాఖ ఎంతో కృషి చేస్తుందని అన్నారు. పోలీస్ శాఖలో గతం లో కన్న ఎన్నో మార్పులు జరిగాయని ఫ్రెండ్లీ పోలీస్ ద్వారా పోలీస్ శాఖ ప్రజలతో మమేకంగా పనిచే స్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో నిజామాబాద్ సౌత్ రూరల్ సి.ఐ సురేందర్‌రెడ్డి, రూరల్ ఎస్ఐలు లింబాద్రి, జడ్పిటిసి బి. సుమలత, ఎమ్‌పిటిసి అంశాల నీరజ, సర్పంచ్ ఉడుముల సురేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ షేక్ బీ, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రాజస్తాన్ వ్యాపారీ పరార్..?

సుమారు ఏడుకోట్లతో ఉడాయింపు



నవతెలంగాణ-ఆర్మూర్

నమ్మ కంగా ఉంటూ.. ఏకంగా సుమారు ఏడు కోట్లతో ఓ రాజస్తాన్ వ్యాపారి పరార్ అయినట్టు స్థానికంగా చర్చనీ యాంశం అయింది. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో వెలుగుజూసింది. వివరాల్లోకి వెళ్తే. ఆర్మూర్ పట్టణంలో ఏడేండ్లుగా వస్త్ర వ్యాపారం చేస్తున్న రాజస్తాన్‌కు చెందిన వ్యక్తి.. వ్యాపారం కోసం ప్రముఖుల నుంచి, వడ్డీ వ్యాపారస్తుల నుంచి, ఫైనాన్స్‌ల వారి నుంచి అప్పులు తీసుకుంటూ తిరిగి చెల్లిస్తుండేవాడు. దీంతో స్థానికంగా నమ్మకం కలగడంతో అడిగిన వారు పెద్దమొత్తంలో అప్పులు ఇస్తుండేవారు. ఒకరికి తెలియకుండా మరొకరి నుండి సుమారుగా ఏడు కోట్ల రూపాయలకు పైగా తీసుకొని రాత్రికిరాత్రే పరారైనట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. నెల రోజులైనా షాప్ తీయకపోగా, ఇంటికి సైతం తాళం వేసి ఉందని, ఫోన్ చేసినా స్పందన రాకపోవడంతో తాము మోసపోయినట్టు పలువురు బాధితులు వాపోతున్నారు. బాధిత వ్యక్తులు పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం కొసమెరుపు.

సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం

నవతెలంగాణ-వర్ని

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రాష్ట్ర గిరిజనులు ఎప్పటికీ రుణపడి ఉంటారని సోషల్ మీడియా వర్ని అధ్యక్షులు బానోత్ సరిచందు అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనులకు సంబంధించిన పోడు భూములకు పట్టాల పంపిణీ చేయటం అభినందనీయమని పేర్కొన్నారు. ఎన్నో ఏండ్ల నుంచి ఎదురుచూస్తున్న గిరిజన బిడ్డల భూములు పట్టాలు చేసిన తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. గిరిజనులందరి తరుపున ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో పేదల పెన్నిధి స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి నియోజకవర్గంలో అందరికి పోడు రైతులకు పట్టాలు పొందేలా చొరువ చూపిన ఆయనకు మా ఓటుతో రుణం తీర్చుకుంటామని తెలిపారు. గిరిజనులందరూ ఐక్యతతో కలిగి ఉండడానికి కృషి చేసిన స్పీకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

స్పోర్ట్స్ స్కూల్ 4వ, 5వ తరగతుల్లో అడ్మిషన్‌లకు ఈ నెల 11న ఎంపిక

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ హాకింపెట్ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ అనుమతితో తెలంగాణా రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్, హకీంపెట్, రీజినల్ స్పోర్ట్స్ స్కూల్, కరీంనగర్, ఆదిలాబాద్ లో 4వ, 5వ తరగతిలో అడ్మిషన్లకై జిల్లా స్థాయి లో ఈనెల 11 న ఉదయం 9 గంటల నుండి నిజామాబాద్ లోని నాగారం వద్ద గల రాజారం స్టేడియం లో నిర్వహి స్తారని జిల్లా యువజన, క్రీడల అధికారి ముత్తన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు 9701177144 సంప్రదించాలని సూచించారు.

రోటరీ నూతన అధ్యక్షునిగా పట్వారి గోపికృష్ణ

నవతెలంగాణ-ఆర్మూర్



రోటరీ అధ్యక్షునిగా ఎన్నికైన పట్వారి గోపి కృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పట్టణంలోని పెర్కిట్ కాంతి హై స్కూల్లో జరిగిన రోటరీ క్లబ్ సమావేశంలో కాలర్ వేసి బాధ్యతలు అందజేశారు. సెక్రటరీగా పట్వారి తులసి, కోశాధికారిగా లక్ష్మీనారాయణ బాధ్యతలు చేపట్టారు. వీరు ఈ పదవిలో సంవత్సరం పాటు కొనసాగుతారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ విజయ సారథి, ఫాస్టు ప్రెసిడెంట్ చరణ్ రెడ్డి, మంచిర్యాల సురేష్ కుమార్, పద్మ మురళి, కాంతి గంగారెడ్డి, పుష్కర్ రావు, ప్రవీణ్ పవర్ ప్రస్తుత అధ్యక్షులు చాలా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి



జక్రన్ పల్లి గ్రామానికి చెందిన తలరి రమ భర్త ప్రవీణ్‌కు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన లక్ష రూపాయల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్ నిజామాబాద్ లోని ఆయన నివాసంలో శుక్రవారం అందజేశారు. నిధుల మంజూరుకు కృషిచేసిన ఎక్స్ ఎమ్మెల్సీ వీజీ గౌడ్‌కు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జక్రాన్‌పల్లి మాజీ సర్పంచ్ కాటిపల్లి నర్సారెడ్డి, సుంకరి సన్నీ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పోటీ పరీక్ష కేంద్రాలు జిల్లాల్లోనే పెట్టాలి

- పీడీఎస్‌యూ నాయకుల వినతి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



వినతిపత్రం అందజేసిన నాయకులు

గురుకుల నియామక బోర్డు నిర్వహిస్తున్న టిజీటి, పిజీటి, జేఎల్, డీఎల్ పోటీ పరీక్షలను స్థానిక జిల్లాలోనే నిర్వహించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ బి.చంద్రశేఖర్‌కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్, నగర అధ్యక్షులు ఎస్కే అశూర్ మాట్లాడుతూ.. గురుకుల పోటీ పరీక్షలకు దరఖాస్తు చేసుకునే సమయంలో జిల్లాల్లో నిర్వహిస్తామని ఆప్షన్స్ ఇచ్చారని తెలిపారు. గురుకుల పోటీ పరీక్షలు గతంలో ఆయా జిల్లాల్లో ఒకసారి, హైదరాబాద్ జీహెచ్ఎంసీ పరిధిలో ఒకసారి జరిగాయన్నారు. హైదరాబాద్‌లో పరీక్ష కేంద్రాలు పెట్టినపుడు వివిధ జిల్లాల నుండి వచ్చే అభ్యర్థులు అనేక రకాలుగా అవస్థలు పడ్డారన్నారు. కొద్దిమంది సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకోలేక పరీక్ష రాయలేకపోయారన్నారు. దూరాభారం, ఆర్థిక భారం, హైదరాబాదులో వసతి లేక, పరీక్ష సెంటర్ల అడ్రస్ తెలియక పోటీకి దూరమయ్యారన్నారు. గర్భిణులు, పసికందులు ఉన్న మహిళా అభ్యర్థులు అనేక అవస్థలు పడ్డారన్నారు. ఈ నేపథ్యంలోనే ఈసారి జిల్లా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తామని ఆప్షన్స్ ఇచ్చారని భావిస్తున్నామన్నారు. గురుకుల పరీక్షలకు ఎక్కువ సంఖ్యలో మహిళలే పోటీ పడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాల్లో కాకుండా హైదరాబాద్ జీహెచ్ఎంసీ పరిధిలో పరీక్షలు నిర్వహిస్తే మహిళా అభ్యర్థులు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. ఎంసెట్, నీట్, ఐసెట్, సెట్ వంటి పోటీ పరీక్షలను సీబీటి పద్ధతిలో జిల్లాల్లో కూడా విజయవంతంగా నిర్వహించిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. అందువల్ల గురుకుల పరీక్షలు జిల్లాల్లోనే ఏర్పాటు చేసి, నిరుద్యోగులకు ఉపశమనం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నగర నాయకులు తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ స్మశాన వాటికకు నిధులు మంజూరు



నవతెలంగాణ-మోపాల్

మండలంలోని కంజర్ గ్రామ మైనారిటీ శ్మశాన వాటిక ప్రహరీ నిర్మాణానికి వక్ఫ్ బోర్డు నుంచి రూ.10లక్షల నిధుల మంజూరు పత్రాన్ని ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ కమిటీ ప్రతినిధులకు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఖాజామొయినుద్దీన్, భూమయ్య, చిన్నారెడ్డి, జానీ మియ్యా, అజీముద్దీన్, గౌస్, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సంయుక్త కార్యదర్శిగా వెంకటేష్ నాయక్ నియామకం

నవతెలంగాణ-ఆర్మూర్

తెలంగాణ నవ నిర్మాణ విద్యార్థి సేన జిల్లా సంయుక్త కార్యదర్శిగా వెంకటేష్ నాయక్ నియామకం అయ్యారు. ఆర్మూర్ డివిజన్ పరిదిలో ఏడు సంవత్సరాలుగా విద్యార్థి ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్న వెంకటేష్ నాయక్‌ను తెలంగాణ నవ నిర్మాణ విద్యార్థి సేన(టీఎన్‌వీఎస్) జిల్లా అధ్యక్షుడు మేదరి శేఖర్, వెంకటేష్‌ను సంయుక్త కార్యదర్శిగా శుక్రవారం ప్రకటించారు సంస్థ నియమాలకు అనుగుణంగా నడుచుకుంటానని, తనపై నమ్మకం ఉంచి జిల్లా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు శివప్రసాద్, జిల్లా అధ్యక్షుడు మేదరి శేఖర్‌కు ధన్యవాదాలు తెలిపారు

స్కిల్ డెవలప్‌మెంట్ పుస్తకాలు వితరణ

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని సుర్బిర్యాల్ గ్రామంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ ఆధ్వర్యంలో స్కిల్స్ డెవలప్మెంట్ పుస్తకాలను శుక్రవారం పంపిణీ చేసినట్టు లయన్స్ గ్రీన్ అధ్యక్షుడు చేపూర్ గణేష్ శుక్రవారం తెలిపారు. సుమారు 80 మంది విద్యార్థులకు బుక్కులను అందజేయడం జరిగిందని, పిల్లలకు ఆయా సబ్జెక్టుల పుస్తకాల సిలబస్ కాకుండా సమాజం గురించి, మంచి ప్రవర్తన గురించి తమకు తాము రక్షణ గురించి, పిల్లలలో నైపుణ్యం పెంపొందించే విషయాలను ఈ బుక్స్ లో పొందుపరినట్టు తెలిపారు. పుస్తకాలను లయన్స్ క్లబ్ ఇంటర్నేషల్ ద్వారా రెండువందల దేశాలలో పంపిణీ చేసినట్టు లైన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ నివేదన్ గుజరాతి కొనియాడారు. కార్యక్రమంలో కోశాధికారి పోల్కం వేణు, ఎలెక్ట్ ప్రెసిడెంట్ గుజరాతి ప్రకాష్, ఎలక్ట్ కోశాధికారి నరేందర్, టీచర్ ఎలక్ట్ సెక్రటరీ అల్జాపూర్ రాజేష్, ప్రోగ్రాం చైర్మన్ దాచేపల్లి సంతోష్, స్కూల్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ , రఘు ఉపాధ్యాయులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించండి



మాట్లాడుతున్న పెన్షనర్ల సంఘం నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

అపరిష్కృతంగా నున్న రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూలై 4 ,5 ,తేదీలలో డివిజన్ కేంద్రాలలో ధర్నా కార్యక్రమాలను నిర్వహించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కే. రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎస్ .మదన్మోహన్, కోశాధికారి ఈవీఎల్ నారాయణ, నిజామాబాద్ అధ్యక్ష, కార్యదర్శులు సిర్ప హనుమాన్లు, అందే సాయిలు తెలిపారు. శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా నిజామాబాద్, ఆర్మూరు, బోధన్, ఆర్డిఓ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. పీఆర్సి కమిటీని వేసి జూలై నుండి అమలు చేయాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌ను పటిష్టపరచాలని అన్నారు. నగదు రహిత వైద్యాన్ని అన్ని కార్పోరేట్, ప్రైవేటు ఆసుపత్రులలో అమలు చేయాలని, తదితర డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. సమావేశంలో గౌరవాధ్యక్షులు శాస్త్రుల దత్తాత్రేయ రావు, జిల్లా నాయకులు భోజరావు, దీన సుజన, రాధా కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్ సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-ఆర్మూర్

రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటేషన్ను సద్వినియోగం చేసుకోవాలని నాయకులు తెలిపారు పట్టణంలో కాంగ్రెస్ నాయకులు కోలా వెంకటేష్, ఎన్ఎస్‌యూఐ నాయకులు సుద్దపల్లి అఖిల్, అఫ్రోజ్, ఆదిత్య అన్వేష్, రామ్, ప్రశాంత్, ప్రసాద్‌తో కలిసి పలు కాలేజీలు, లైబ్రరీలో రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటేషన్ గురించి శుక్రవారం విద్యార్థులు, నిరుద్యోగ యువత కు వివరించారు. వారిని కాంపిటేషన్ కోసం రిజిస్టర్ చేయించారు. సందర్భంగా నాయకులు కోలా వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న రాజీవ్ గాంధీ ఆన్లైన్ క్విజ్ కాంపిటేషన్‌కు విద్యార్థులు యువత నుండి అద్భుతమైన స్పందన వచ్చిందని తెలిపారు. కాంపిటేషన్ కోసం ఉత్సాహం చూపిస్తున్నారని, కాంపిటేషన్‌కు వస్తున్న స్పందనకు రిజిస్టర్ అయిన సభ్యులు ఎక్కువ ఉండటం వల్ల పరీక్షను జులై 2, 3,4 మూడు రోజులు ఉదయం 10గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. కాంపిటేషన్ కొరకు రిజిస్టర్ చేసుకోడానికి జులై 3 ఆఖరు తేదీ అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సుద్దపల్లి అఖిల్, అఫ్రోజ్, ఆదిత్య రామ్, ప్రశాంత్, ప్రసాద్ పాల్గొన్నారు.

కమీషన్లకోసమే కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్

- ఇప్పటికీ రుణమాఫీ కాలేదు
- కాంగ్రెస్‌పార్టీ రూరల్ ఇన్‌ఛార్జి భూపతిరెడ్డి

నవతెలంగాణ-మోపాల్


మండల స్థాయి పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న భూపతిరెడ్డి

బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేళ్లుకావస్తున్నా ఇప్పటివరకు రుణమాఫీ చేయలేదని, వడ్డ పైసలు చెల్లింపు లేదని ఇలాంటి దౌర్భాగ్య ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదని అన్నారు. మండలంలోని బోర్గం మోటాడిరెడ్డి సంఘంలో కాంగ్రెస్ పార్టీ విస్తృత సాయి సమావేశం రూరల్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ భూపతి రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో బీఆర్ఎస్‌ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత అత్యధికంగా అప్పుల పాలైందని, ధనార్జనే, కుటుంబ పాలనే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్నారని విమర్శించారు. కేవలం రైతుబంధు ఇచ్చి రైతులకు కావలసిన సబ్సిడీ పనిముట్లు ఇవి కూడా అందడం లేదని, కనీసం స్ప్రే చేసుకోవడానికి పంపులు కూడా లేవని, కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్ కేసీఆర్ కుటుంబానికి కమిషన్ల కోసమే తప్ప ఒరిగింది ఏమీ లేదని అన్నారు. 30శాతం పనులు కమిషన్ల కోసం ప్రాజెక్టు రీ డిజైన్ చేపట్టి ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పింఛన్లు రావని ఎవరైతే అంటున్నారో వారిని చెప్పుతో కొట్టాలని - తెలిపారు. పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని, ఐదు లక్షల రూపాయలతో ఇల్లు కట్టిస్తామని, మొదటి విడతలోని రెండు లక్షల ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేస్తామని అన్నారు. రూరల్ ఎమ్మెల్యే ఆస్తులు వేలకోట్లలో సంపాదించుకున్నాడని ఫామ్ హౌస్ కట్టుకున్నాడని ఇటువంటి ఎమ్మెల్యే దొరకడం నియోజకవర్గ ప్రజల దౌర్భాగ్యం అని విమర్శించారు. రాజశేఖర్ రెడ్డి హయాంలో రుణమాఫీ జరిగిందని, అనంతరం రుణమాఫీ లేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం మాటల్లో రుణమాఫీ అంటుందని చేతుల్లో చేయలేదని తెలిపారు. కిసాన్ ఖేత్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని మాట్లాడుతూ కలిసికట్టుగా పనిచేద్దామని అత్యధిక మెజార్టీతో నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని అన్నారు. కుటుంబ పాలన నుంచి రాష్ట్ర ప్రజలను విముక్తి చెందించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సాయ రెడ్డి, శేఖర్ రెడ్డి, శేఖర్ గౌడ్, నారాయణ రెడ్డి, చామకూర అనిల్ రెడ్డి, లక్పతి, తదితులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పై విచారణ చేయాలి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ


మాట్లాడుతున్న సుధాకర్

బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై విచారణ జరిపి -శేజల్‌కు న్యాయం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పై రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపి ఆరిజిన్ డైరీ సీఈవో బోడపాటి శేజల్ కు న్యాయం చేయాలని, గతంలో ఢిల్లీలోని తెలంగాణ భవన్ ముందు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని తెలిపారు. కొన్ని రోజులుగా తెలంగాణ అసెంబ్లీ ముందు నిరసన చేస్తున్న కెసిఆర్ పట్టించుకోకపోవడం క్షమించరానిదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై విచారణ జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని శేజల్ కు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. సమావేశంలో సిపిఐ నిజామాబాద్ దక్షిణ మండల కార్యదర్శి రంజిత్, ఆనంద్, రాధా కుమార్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్దే ధ్యేయం

- ఆర్టీసీ చైర్మన్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్


ప్రొసీడింగ్ కాపీలను అందజేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-డిచ్‌పల్లి

గ్రామాల అభివృద్దే దేశాభివృద్ధి అని గ్రామాలలో అవసరాల మేరకు నిధులను మంజూరు చేస్తూ గ్రామాన్ని సస్యశ్యామలం చేస్తున్నామని ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇందల్ వాయి మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ మ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి 5 లక్షల రూపాయలు, ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఎస్ డి ఎఫ్ ప్రొసిడింగ్ పత్రాలను కులాల సంఘ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ, ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు రఘునథన్ రాము, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్లు, కులాల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ సబార్డినేట్‌కు సన్మానం


లచ్చయ్య దంపతులను సన్మానిస్తున్న జీపీ పాలకవర్గం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ సబార్డినేట్ చెంచు లచ్చయ్య శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. లచ్చయ్య పదవి విరమణ పురస్కరించుకొని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో సంతోష్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగికి పదవి విరమణ సహజమని, ఉత్తమ సేవలతో ఉద్యోగికి గుర్తింపు లభిస్తుందని అన్నారు. తన బాధ్యతలను లచ్చయ్య సక్రమంగా నిర్వర్తించేవాడన్నారు. చిన్న మచ్చ లేకుండా విధులను నిర్వహించి, అందరి అభిమానాన్ని సంపాదించుకున్నాడన్నారు. అనంతరం లచ్చయ్య దంపతులను పంచాయతీ పాలకవర్గం సభ్యులు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ రాగ సుధా, పంచాయతీ కార్యదర్శి శాంతి కుమార్, ఉప సర్పంచ్ పాలెపు చిన్న గంగారం, లచ్చయ్య కుటుంబ సభ్యులు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ తప్పనిసరి

- ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్, పీడీ చందర్ నాయక్



నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రభుత్వ ఉద్యోగికి విరమణ తప్పనిసరిగా ఉంటుందని ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్ అన్నారు. పంచాయతీ రాజ్‌లో గ్యాంగ్ మెన్‌గా చేసి శుక్రవారం ఉద్యోగ విరమణ చేస్తున్న ఇందల్ వాయి మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన వెల్లుల్ల నర్సయ్య కు ఎంపిపీ ఆధ్వర్యంలో ఇందల్ వాయి మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎన్నోసార్లు ఆటుపోట్లు ఎదురైనా రాహదరి వెంట గుంతలు పడిన వెంటనే సరిచేస్తు ప్రమాదాలు జరగకుండా విశేష కృషి చేశారని అన్నారు. కార్యక్రమానికి అతిథిగా డిఆర్డిఎ పిడి చందర్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమన్నారు. అనంతరం నర్సయ్యకు ఘనంగా సన్మానించారు. కార్యక్ర మంలో ఎంపిడిఓ రాములు నాయక్, పంచాయతీ రాజ్ ఏఈ కిషన్ నాయక్,ఎంపిఓ రాజ్ కాంత్ రావు, జూనియర్ అసిస్టెంట్ విమలా బాయి, నాయకులు పరుశురాం నాయక్, రాజు నాయక్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే


పనులు పరిశీలిస్తున్న ఎంఎల్‌ఏ

నవతెలంగాణ-ఆర్మూర్


పట్టణంలో జిరాయత్ నగర్ కాలనీలో నిర్మిస్తున్న మైనారిటీ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే జీవన్ రెడ్డి శుక్రవారం పర్యవేక్షించారు. కమిటీ సభ్యులతో సమా వేశంలో పాల్గొన్నారు. రానున్న మూడు నెలల వ్యవధిలో ఫంక్షన్ హాల్ పెళ్ళిలకు అందుబాటులో ఉండేలాగా నిర్మాణ పనులను త్వరగా చేపట్టాలని కమిటీ సభ్యులను కోరారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ముప్కాల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా ముస్కు రాజేశ్వర్

నవతెలంగాణ-ముప్కాల్

2023-24 లయన్స్ క్లబ్ మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన ముస్కు రాజేశ్వర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మాజీ మండల అధ్యక్షులు చిన్న వెంగయ్య శుక్రవారం తెలిపారు. లయన్స్ క్లబ్ మండల సెక్రటరీగా కట్ట మహేష్ యాదవ్, ట్రెజరర్‌గా జక్కుల రామును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లూ పేర్కొన్నారు. బాల్కొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చాకు లింగం, మాజీ అధ్యక్షులు చిన్న వెంగయ్య, విక్రమ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై ఆందోళన



మాట్లాడుతున్న శ్రీనివాస్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై జూలై, ఆగస్టు నెలల్లో ఆందోళనలు చేస్తామని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎం.శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత తొమ్మిది ఏళ్లుగా ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయకుండా, 29కార్మిక చట్టాల స్థానంలో 4లేబర్ కోడ్ లను తెచ్చి కార్మిక హక్కులను హరిస్తుందని విమర్శించారు. రైల్వే, రక్షణ, ఫార్మా, సింగరేణి తదితర సంస్థలను నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. పెన్షన్ నిధులను కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వినాశకర చర్యలను వ్యతిరేకిస్తు దేశ వ్యాప్తంగా కార్మిక, ఉద్యోగ, సంఘాల ఆధ్వర్యంలో జూలై, ఆగస్టు నెలల్లో సమ్మెలు, ధర్నాలు, నిరసనలు, ఉవ్వెత్తున ఉద్యమాలు నిర్వహించాలని కార్మిక సంఘాలు నిర్ణయించాయని తెలిపారు. కార్మిక లోకం ఈ ఆందోళన కార్యక్రమాలో పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపు ఇచ్చారు. మరో ఎనిమిది నెలల్లో పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కార్మికులు ఉద్యమాలు తీవ్ర తరం చేయాలని ఆయన కార్మికులకు పిలుపు ఇచ్చారు. సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు పుట్ట వరదయ్య, ఉపాధ్యక్షుడు శివరాజు, కార్యదర్శి లక్ష్మణ్, గంగాధర్, సురేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-4కు ప్రత్యేక బస్సులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ గ్రూప్-4 పరీక్షల నిర్వహణలో భాగంగా ఆర్టీసీ సంస్థ ప్రతి రూట్లో ప్రత్యేకంగా అదనపు బస్సులు నడపనున్నట్టు నిజామాబాద్ డిపో-1 మేనేజర్ ఆనంద్, డిపో-2 వెంకటేశం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలు రాసే అభ్యర్థులకు బస్టాండ్‌లో హెల్ప్ సెంటర్లను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు.

సీఎంవి ఆదేశాలేనా.. ఆచరణ ఏది?

నవతెలంగాణ-నవీపేట్


మాట్లాడుతున్న వడ్డీమోహన్‌రెడ్డి

రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులు ముందస్తు నాట్లు వేయాలని వ్యవసాయ శాఖ మంత్రులు, శాస్త్రవేత్తలతో ప్రణాళిక రూపొందించి ఆదేశించిన ఆచరణలో మాత్రం విఫలమవుతున్నారని బిజెపి బోధన్ నియోజకవర్గ నాయకులు వడ్డీ మోహన్ రెడ్డి విమర్శించారు. మండలంలోని అలీ సాగర్ లిఫ్టు, కోస్లి పంప్ హౌస్ ను శుక్రవారం నాయకులు రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రైతులు ముందస్తు నార్లు వేసుకుంటే కోతలు, కొనుగోలులో ఇలాంటి ఇబ్బందులు ఉండవని ఆదేశించారని, దానికి అనుగుణంగా రైతులు సైతం వరి నార్లు వేసుకోగా వర్షాలు లేక నార్లు ముదురు తున్నాయని, నాటిన చోట ఎండిపోయే ప్రమాదం ఉందని అన్నారు. కాళేశ్వరం ద్వారా రివర్స్ పంపింగ్ ద్వారా గోదావరిలోకి నీళ్ల వస్తాయని రైతులు భావించి నార్లు వేశారని అన్నారు. జూలై 1న బాబ్లీ గేట్లు ఎత్తడంతో సుమారు ఒక టీఎంసీ నీళ్లు గోదావరిలోకి వచ్చే అవకాశం ఉన్నందున రైతాంగాన్ని ఆదుకునేందుకు కోస్లీ పంపు వద్ద పూడిక తీసి 15 రోజుల వరకు లిఫ్ట్ ద్వారా సాగునీరు అందించాలని కోరారు. ఇప్పటికే కలెక్టర్ అధ్యక్షతన ఐడీసీ సమావేశం నిర్వహించి అలీ సాగర్, గుత్ప లిఫ్టుల ద్వారా ఎన్ని తడులు ఇస్తామో.. ప్రణాళిక సిద్ధం చేయాల్సిందని రైతుల పట్ల ఇంత నిర్లక్ష్యం తగదని విమర్శించారు. దిగువ ప్రాంత రైతులకు నిజాంసాగర్ నీటిపై హక్కు లేదా.. అని ప్రశ్నించారు. కాళేశ్వరం రివర్స్ పంపింగ్ ద్వారా రోహిణి కార్తెలో శ్రీ రామ్ సాగర్ నుండి బాసర వరకు బోటింగ్ చేస్తానని సీఎం కేసీఆర్ చెప్పిన హామీ ఎటు పోయిందని మంత్రి ప్రశాంత్ రెడ్డిని సూటిగా ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. కాళేశ్వరంతో నిజామాబాద్ వాసులకు ఉపయోగ మేమిటని అన్నారు. కలెక్టర్, మంత్రులు, ఎమ్మెల్యేలు కలిసి సాగునీటి ప్రణాళికను సిద్ధం చేయాలని లేకపోతే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతుల తరఫున పోరాడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు సొసైటీ చైర్మన్ శైలేష్ కుమార్,ఆనంద్, ముప్వ నాగేశ్వరరావు, ఎంపిటిసి రాధా, కిషోర్, సంతోష్, పుట్ట శ్రీనివాస్ గౌడ్, పాండు బాబు, రాజేందర్ గౌడ్, భూషణ్, రాము, మల్లెపూల గంగాధర్, భాను గౌడ్, రైతులు పాల్గొన్నారు.

గ్రూప్ 4 ఎగ్జామ్స్‌కు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-సదాశివనగర్

జులై 1న నిర్వహించే టీఎస్పీఎస్సీ గ్రూప్-4 ఎగ్జామ్స్‌కు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు చీఫ్ సూపరింటెండెంట్ భానుమతి, లైజనింగ్ ఆఫీసర్లు యోసెఫ్ తెలిపారు. సదాశివనగర్ మోడల్ స్కూల్లో 456 మందిని కేటాయించారని వారు పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. పేపర్ 1 ఉదయం 10 గంటల నుంచి 12 గంటల 30 నిమిషాల వరకు పేపర్ 2 మధ్యాహ్నం 2:30 గంటల నుంచి 5 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తామన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ఏదైనా గుర్తింపు కార్డును తీసుకురావాలని సూచించారు. 8గంటల వరకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-తాడ్వాయి

తెలంగాణ షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్ హైదరాబాద్ వారు నిర్వహించనున్న యూపీఎస్సీ (సీఎస్‌పీటీ 2024) కోసం 10 నెలల ఉచిత రెసిడెన్షియల్ ఫౌండేషన్ కోర్స్ కోచింగ్‌ను తెలంగాణ షెడ్యూల్డ్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి పి.వెంకటేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పీడబ్ల్యూడీ జనరల్, ప్రొఫెషనల్ డిగ్రీ కలిగిన వారికి శిక్షణ ఇవ్వబడునని, ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్ ఎంఎస్‌.ఎఫ్‌.బిఎఎఎఎ లేఎఎఎఎ విధానంలో ఈ నెల 2వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 9న హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్‌లలో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తు దారులకు వార్షిక ఆదాయం 3 లక్షల కంటే తక్కువగా ఉన్న నిరుద్యోగులైన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు పరిశీలించిన అదనపు కలెక్టర్



పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో నిర్మిస్తున్న ఇంటిగ్రేట్ మార్కెట్ పనులను కామారెడ్డి అదనపు జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులును త్వరగా పూర్తి చేయాలని దాదాపు రెండు కోట్లతో నిర్మిస్తున్న పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు. కాంట్రాక్టర్‌తో మాట్లాడుతూ.. పట్టణ చిరకాల కోరిక ఇంటిగ్రేట్ మార్కెట్ పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ జీవన్, ఏఈ వినోద్, కాంట్రాక్టర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ మండపం నిర్మాణానికి భూమిపూజ



కల్యాణ మండపం నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో కల్యాణ మండపం నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ నిర్వహించినట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొలిపెల్లి మహేందర్‌రెడ్డి తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే జాజాల సురేందర్ కృషితో నిర్మిస్తున్నట్టు తెలిపారు. సీడీపీ నిధులు రూ.25 లక్షలతో నిర్మాణ పనులు చేపడుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పైడి జానకి, ఉపసర్పంచ్ లక్ష్మీపతి, సొసైటీ చైర్మెన్ మర్రి సదాశివరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఆకుల సిద్ది రాములు, శేకెల్లి బాల్‌రాజు, సాధక్ అలీ, యూసఫ్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

జూలై 6 నుంచి సమ్మెకు అనుమతించాలని వినతి



వినతిపత్రాన్ని అందజేస్తున్న కార్మికులు, నాయకులు

నవతెలంగాణ-ఎడపల్లి

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదురుగా జూలై ఆరవ తేదీ నుంచి నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా నాయకులు జంగం గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఎడపల్లి పోలీస్ స్టేషన్లో ముందస్తుగా పోలీస్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న జీపీ పారిశుధ్య కార్మికులకు, వాటర్‌మెన్‌లకు, ఎలక్ట్రీషియన్లకు, బిల్ కలెక్టర్లకు అదనంగా జీతాలు పెంచాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఆయన కోరారు. జీపీ కార్మికులు జూలై ఆరవ తేదీ నుంచి సమ్మె చేయనున్నట్టు వివరించారు. అందుకు పోలీసులు అనుమతించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ

నవతెలంగాణ-వర్ని(చందూర్)

మండలంలోని మేడిపల్లి తండా గ్రామంలో జడ్పీ నిధులతో మంజూరైన సీసీ రోడ్డు పనులను జడ్పీటీసీ అంబర్‌సింగ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జడ్పీ నిధులచే గ్రామానికి సీసీ రోడ్ల నిర్మాణం కొరకు నిధులు మంజూరు అయినట్టు వివరించారు. మండలంలోని ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రయినేజీలు, పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవి, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని సిద్ధి రామేశ్వరనగర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలకు మాజీ మంత్రి షబ్బీర్ అలీ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని, రాష్ట్రంలో కొనసాగుతున్న అవినీతి పాలనపై ప్రజలు, కార్యకర్తలు తిరుగుబాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు భీమ్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, ఎంపీటీసీ సభ్యులు మోహన్‌రెడ్డి, నాయకులు భరత్, తిరుపతి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు ప్రభుత్వం పెద్దపీట

- పోడు భూముల పట్టాలు.. గిరిజనులకు బ్రహ్మాస్త్రం..
- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్
- గిరిజనుల కళ నెరవేరింది
- జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే
- లింగంపేట్, పెద్దకొడప్‌గల్ మండలాల్లో పోడు రైతులకు పట్టాలు పంపిణీ



లింగంపేట్ : పోడు పట్టాలు పంపిణీ చేస్తున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే

నవతెలంగాణ-లింగంపేట్/పెద్దకొడప్‌గల్

రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు పెద్ద పీట వేస్తుందని, అందులో భాగంగా పోడు పట్టాలు అందిస్తుందని ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. పోడు భూములు పట్టాలు.. గిరిజనులకు బ్రహ్మాస్త్రం లాంటిదని చెప్పారు. శుక్రవారం మండలంలోని మాలోత్ సంగ్య నాయక్ తాండలో పోడు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గిరిజనులు ఎమ్మెల్యే జాజాల సురేందర్‌కు ఘన స్వాగతం పలికారు. తుల్జాభవానీ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తాండలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గిరిజనులకు ఆరు శాతం నుంచి 10 శాతం వరకు రిజర్వేషన్లు పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని ఆయన అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత తాండాలలో జీవనశైలి పూర్తిగా మారిపోయిందని అన్నారు. నాడు 75 సంవత్సరాలుగా పాలించిన పార్టీలు గిరిజనులను కేవలం ఓటు బ్యాంకు గానే చూశారని, ఏనాడూ గిరిజన సంక్షేమ కొరకు పాటుపడలేదని అన్నారు. నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తాండలను గ్రామపంచాయతీలుగా మారాయని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి వైకుంఠధామం నిర్మించామని, గ్రామానికి ట్రాక్టర్, ట్రాలీ అందజేశామని తెలిపారు. మాలోత్ సంగ్య నాయక్ తండాలో 160 మంది పోడు పట్టాల కొరకు దరఖాస్తు చేసుకోగా వారిలో 130 మందికి పట్టాలు వచ్చాయన్నారు. సుమారుగా 90 శాతం మందికి పట్టాలు వచ్చినట్లు తెలిపారు. సుమారుగా 160 ఎకరాల భూమికి పట్టాలు అందించినట్టు వివరించారు. పట్టాలు రాని రైతులు ఏమాత్రం ఆందోళన చెందవద్దని అందరికీ పట్టాలు ఇప్పించే బాధ్యత తనదని చెప్పారు. గిరిజనులు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించి స్థిరపడాలని ఆయన సూచించారు. ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలన్నారు. పనిచేసే వారికి ఓటు వేయాలని ఆయన సూచించారు. ప్రతిపక్షాలు కేవలం రాజకీయం తప్ప వేరే ఏమీ చేయడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉచితాలు మంచిది కావని చెప్పానే ఉన్నత వర్గాలకు సుమారుగా 12 లక్షల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి రాష్ట్రంలో మూడు లక్షల ఎకరాలు పంపిణీ చేస్తే నేడు ఒక తెలంగాణలోనే సుమారుగా ఏడు లక్షల ఎకరాలు పంపిణీ చేశామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 2000ల మందికి 4,088 ఎకరాలకు పోడుభూముల పట్టాలు పంపిణీ చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బన్నీసక్రు, ఆర్డీఓ శ్రీనివాస్, డి.ఎస్.పి శ్రీనివాస్, సీఐ శ్రీనివాస్, జడ్పీటీసీ శ్రీలత సంతోష్‌రెడ్డి, ఎంపీపీ గరిబున్నిసా నయీం, వైస్ ఎంపీపీ విట్టల్‌రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు రమేష్, ఎంపీటీసీ సామిని విట్టల్, మాజీ ఎంపీపీ సాయిలు, తహశీల్దార్ చంద్ర రాజేశ్వర్, ఎంపీడీఓ మల్లీ కార్జున్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచులు రవీందర్ నాయక్, రామ్‌రెడ్డి, జిలియా నాయక్, పరశురాం, అనిల్‌రెడ్డి, బండి రాజయ్య, నరసింహులు, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, గిరిజన నేత శ్రీనివాస్ నాయక్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్ : మండలం కేంద్రంలోని రైతు వేదికలో పోడు రైతులకు ఎమ్మెల్యే హన్మంత్‌షిండే పోడు భూముల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్లుగా పోడు భూముల్లో పంటలు సాగుచేసుకుంటున్న బాధిత రైతుల కల ఎట్టకేలకు నెరవేరిందన్నారు. పోడు భూములకు సంబంధించి ఆయా రైతులకు పట్టాలు, పాస్ పుస్తకాలను నియోజకవర్గ వ్యాప్తంగా 6 మండలాలలో 532 మందికి మొదటి ప్రాధాన్యత కింద గిరిజనులకు మాత్రమే పోడు పట్టాలను ప్రభుత్వం అందజేస్తోందన్నారు. మిగిలిన వారికి కూడా ప్రభుత్వం పట్టాపాస్ బుక్కులు ఇచ్చే విధంగా సంబంధిత అధికారుల ద్వారా ప్రభుత్వ యంత్రాంగం కసరత్తులు చేస్తుందని ఆయన అన్నారు. ప్రస్తుతం జుక్కల్ మండలంలో 71 మంది రైతులకు, పెద్దకొడప్‌గల్ మండలంలో 186, పిట్లం మండలంలో 139, బిచ్కుంద మండలంలో 36, నిజాంసాగర్ మండలంలో 100 మంది రైతులకు పట్టాపాసు పుస్తకాల అందజేశామని, రానున్న రోజుల్లో కూడా పోడు భూములకు సంబంధించిన అందరికీ పట్టాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు. పోడు భూములకు రైతుబంధు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. పోడు హక్కు పత్రాలు పొందుతున్న రైతుల వివరాలను ఆయా మండలాల వ్యవసాయశాఖ అధికారులు సేకరిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎమ్మార్వో దశరథ్, ఎంపీడీవో రాణి, సర్పంచ్ తిరుమలరెడ్డి, సొసైటీ చైర్మన్ హనుమంత్‌రెడ్డి, కోఆప్షన్ నెంబర్ జాఫర్, ఐదు మండలాల ఎమ్మార్వోలు, సీఐ కృష్ణ, మూడు మండలాల ఎస్ఐలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



పెద్దకొడప్‌గల్ : పోడు పట్టాలు పంపిణీ చేస్తున్న జుక్కల్ ఎమ్మెల్యే

రైతుబంధు పేద రైతులకా?.. భూస్వాములకా?

- జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి

రైతుబంధు పేద ప్రజలకా? భూస్వాములకా? అని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్‌లో వ్యవసాయ స్టాండింగ్ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించగా.. జిల్లా పరిషత్ ఆవరణలో జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి ఫ్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేద, మధ్యతరగతి వ్యవసాయదారులకు ప్రభుత్వం చేసిందేమీ లేదని అన్నారు. 10 సంవత్సరాలు నిండకముందే, ప్రభుత్వం ఆగ మేఘాల మీద ప్రజాధనాన్ని వృధా చేసి, దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడంలో ఆంతర్యం ఏంటని, రైతులకు రుణమాఫీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. రైతుబంధు పేద, మధ్యతరగతి కుటుంబాలకు వర్తించేలా చర్యలు తీసుకోవాలని, పోడు భూములకు వెంటనే పట్టాలు అందించాలని, ధరణి పోర్టల్ రద్దుచేసి, అన్యాక్రాంతమైన రైతుల భూములను రైతులకు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వడ్లూరు ఎల్లారెడ్డి దక్కన్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రైతుబంధు డబ్బులను, లోను కింద జమ చేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపినట్టు మోహన్‌రెడ్డి తెలిపారు.



నిరసన వ్యక్తం చేస్తున్న మోహన్‌రెడ్డి

నిజాంసాగర్ కెనాల్‌లో మహిళ మృతదేహం లభ్యం

నవతెలంగాణ-వర్ని

నిజాంసాగర్ కెనాల్‌లో శుక్రవారం గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్టు ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపారు. వివరాలిలా ఉన్నాయి.. నిజాంసాగర్ కెనాల్‌లో గుర్తుతెలియని మహిళ మృతదేహం కొట్టుకొచ్చి తగలేపల్లి 5 డిస్ట్రిబ్యూటర్ కాలువ వద్ద ఉండటంతో స్థానికులు మహేష్‌గౌడ్‌కు కనిపించటంతో పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి పరిశీలించారు. మృతురాలి ఒంటిపై వంకాయ రంగు జాకెట్, ఆకు పచ్చ చీర, 5 ఫీట్ల ఎత్తుతో ఉందని తెలిపారు. మహిళ మృతదేహం కుళ్లిపోయినట్టు ఉండటంతో గుర్తుపట్టేందుకు వీలులేకుండా పోయింది. మహిళకు 50 నుంచి 60 మధ్యలో వయసు ఉండవచ్చునని పోలీసులు భావిస్తున్నారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేత

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని రెడ్డిపేట జిల్లా పరిషత్ పాఠశాలకు శుక్రవారం మాజీ సర్పంచ్ మద్దికుంట నరసగౌడ్ రూ.30 వేల విలువగల సౌండ్ సిస్టంను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువుకున్న బడిలో పేద విద్యార్థులు, ప్రైవేటు బడులతో పోటీపడి చదవాలని తపనతో చిన్న సహకారం అందించానని, గతంలో కూడా పాఠశాలకు ప్రోత్సాహకాల అందించాలని, వచ్చే ఆగస్టు 15కు, జనవరి 26కు విద్యార్థులు ఆటలతో పాటు, చదువులో ప్రతిభ కనబరిచిన ప్రతి ఒక్కరికి జ్ఞాపికలను అందజేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు మంచి చదువులు చదివి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తేవాలని, ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల బృందం నరసగౌడ్‌కు శాలువాతో సన్మానించి, పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బసవరాజ్, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ మామిండ్ల శంకర్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సౌండ్ సిస్టం అందజేస్తున్న దృశ్యం

ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు వివరించాలి



మాట్లాడుతున్న ఇంద్రకరణ్‌రెడ్డి

నవతెలంగాణ-భిక్కనూర్

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఇస్సన్నపల్లి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని, పనిచేసే కార్యకర్తలకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమాన్ని ప్రభుత్వం మోసం చేస్తుందని, రాహుల్ గాంధీ డిక్లరేషన్ ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు తిరుమల స్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు యాదగౌడ్, ఉపాధ్యక్షులు నారాయణ, యూత్ అధ్యక్షులు బాబు, ఉపాధ్యక్షులు రాములు నాయకులు, గోపాల్‌రెడ్డి, యాదగిరి, సత్తయ్య లింగం, శ్రీనివాస్, స్వామి, శ్రీశైలం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంఅండ్‌హెచ్‌వో

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌ఓ లక్ష్మణ్ సింగ్ శుక్రవారం తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఓపీ గదులను పరిశీలించారు. పలు రికార్డులను తనిఖీ చేశారు. పీహెచ్సీలో సమస్యలు, డెలివరీలపై వైద్యులు సురేష్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైద్యులు షాహిద్ అలీ, సిబ్బంది భీం, జానకమ్మ, స్వాతి, దోమల శ్రీధర్, రాజు, పవన్, శ్రీహరి, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.



రికార్డులను తనిఖీ చేస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో

మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-బోధన్

జూలై 4వ తేదీన బోధన్ పట్టణంలోని ఇందూర్ హైస్కూల్లో ఎమ్మెల్యే షకీల్ అమీర్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నందున బోధన్ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ, యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని బోధన్ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షు రవీందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం బోధన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టెన్త్, ఇంటర్, డిగ్రీ, నర్సింగ్, పీజీ, ఐటీఐ, అగ్రికల్చర్ డిప్లొమా కోర్సులు పూర్తిచేసి ఉన్న వారు ఈ జాబ్‌మేళాలో పాల్గొని ఉద్యోగవకాశాలు పొందాలన్నారు. నిరుద్యోగుల సౌకర్యార్థం భోజన వసతి కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ జాబ్ మేళా గురించి ఏమైనా సందేహాలుంటే 9618684334 నెంబరును సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గంగాధర్‌గౌడ్, అశ్వక్, యూత్ అధ్యక్షులు శంకర్‌గౌడ్, కార్మిక విభాగం అధ్యక్షులు రవిశంకర్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు నరేష్, మారుతీ మందిర్ మాజీ చైర్మన్ నాగస్‌పల్లి మధు, నాయకులు వెంకట్, మొహ్మద్, సంతోష్, జేఏసీ శంకర్, కన్ను గౌడ్, సాగర్, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రవీందర్ యాదవ్

రైతులకు విత్తనాలు పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆర్ఎస్ఎస్ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా మినుములు, కందుల విత్తనాల బస్తాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీటీసీ తీగల తిరుమలగౌడ్ హాజరై మాట్లాడారు. జాతీయ ఆహార భద్రత సంస్థ ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా మినుములు, కందులు అందజేశారని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు పంటలు పండించే సమయంలో వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో పవన్ కుమార్, విండో చైర్మెన్ నాగరాజురెడ్డి, కానుగంటి నాగరాజు, ఆసంశెట్టి పోచయ్య చిట్యాల రాజిరెడ్డి, దుర్గారెడ్డి, కూర చంద్రం, సత్యం, సాయిరెడ్డి, అంజయ్య, మధుసూదన్‌రెడ్డి, ఏఈఓలు కృష్ణారెడ్డి, శ్రీలత రైతులు పాల్గొన్నారు.



విత్తనాలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-ఏర్గట్ల

ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముదిరాజ్ లపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మండల ముదిరాజ్‌లు శుక్రవారం కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పాడి కౌశిక్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నుండి బేషరతుగా సస్పెండ్ చేయాలని అన్నారు. ఇక ముందు ఎవరైనా ముదిరాజ్‌లను అవమానపరిస్తే తీవ్రపరిణామాలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆడేం గంగాప్రసాద్, దేవుడు నర్సయ్య, రేండ్ల చిన్నయ్య, రోక్కెడ సంజీవ్, కురాకుల బాలరాజ్, దొబ్బల పెద్ద లక్ష్మణ్, బిగ్ బాస్, ముదిరాజ్ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

గ్రామ దేవతలకు జలాభిషేకం

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలో గ్రామాభివృద్ధి అధ్వర్యంలో గ్రామ దేవతలకు జలాభిషేకం శుక్రవారం చేశారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలకు గంగా జలంతో అభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అశోక్ కుమార్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు ప్రసాద్ గౌడ్, సభ్యులు, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.



జలాభిషేకంలో గ్రామస్తులు

మహమ్మారులను ఎదుర్కొనేందుకు సిద్ధం

- కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటు శుభపరిణామం
- వైద్యవిద్యలో నాణ్యత అవసరం
- నవతెలంగాణతో డాక్టర్ బుర్రి రంగారెడ్డి



నేడు డాక్టర్స్ డే. ఆరోగ్య సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే డాక్టర్లకు శుభాకాంక్షలు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రజారోగ్య వ్యవస్థ పరిస్థితిపై ఇన్ఫెక్షన్ కంట్రోల్ అకాడమీ ఆఫ్ ఇండియా సంస్థ అధ్యక్షులు, హైదరాబాద్ కేంద్రీయ విద్యాలయం ఆచార్యులు, పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా అనుబంధ ఆచార్యులు డాక్టర్ రంగారెడ్డి బుర్రితో నవతెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూ..

నవతెలంగాణ : రాష్ట్రంలో ప్రజారోగ్య వ్యవస్థ పరిస్థితి ఎలా ఉంది?

డాక్టర్ రంగారెడ్డి : ప్రజారోగ్య వ్యవస్థను కోవిడ్-19 ముందు, తర్వాతగా పరిశీలించాలి. కరోనా మహమ్మారిని చవిచూసిన తర్వాత ప్రజలు, పాలకులు, విధాన రూపకర్తలకు ప్రజారోగ్య వ్యవస్థ బలోపేతం చేయాల్సిన ప్రాధాన్యత అర్థమైంది. ఆ మేరకు మౌలిక సదుపాయాలు, ఐసీయూ బెడ్లు, ఆక్సిజన్ ఉత్పత్తి సామర్థ్యం, జీనోమ్ సీక్వెన్స్, జీనోమ్ సర్వైలెన్స్ గణనీయంగా పెరిగాయి. అంతకు ముందు అంతంత మాత్రంగా ఉండేవి. డాక్టర్లు, నర్సుల కొరత తీవ్రంగా ఉండేది.

రాబోయే కాలంలో మహమ్మారులు వస్తే ఎదుర్కొనేందుకు ఇవి సరిపోతాయా?

ఇంకా సామర్థ్యం పెంచుకోవాలి. నిధులు ఎక్కువగా కేటాయించాలి. డాక్టర్లు, నర్సులతో సహా ఆరోగ్యసంరక్షణ సిబ్బందికి నైపుణ్య శిక్షణ తక్షణావసరం. కొత్త మెడికల్ కాలేజీల రాకతో ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన డాక్టర్ల సంఖ్యకు చేరువలో ఉన్నాం. అయితే వైద్యవిద్యలో నాణ్యత పెంచే చర్యలు చేపట్టాలి.

ఇటీవల నిర్వహించిన జీ-20 సమావేశంతో ఎలాంటి ఫలితాన్ని ఆశించవచ్చు?

ఆ సమావేశంలో భవిష్యత్తులో వచ్చే మహమ్మారులు రాకుండా నివారించడం, ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండడం, వ్యూహాత్మకంగా ఎలా స్పందించాలి? అనే అంశంపై మంచి చర్చ జరిగింది. అక్కడ తీసుకున్న నిర్ణయాలను ప్రపంచ దేశాలు అమలు చేస్తే మహమ్మారులను ఎదుర్కోగలుగుతాం.

రాష్ట్రంలో ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలేంటి? వాటిని ఏ విధంగా పరిష్కరించుకోవాలి?

జీవనశైలి, ఆహారపు అలవాట్లతో వచ్చిన మార్పులతో ఇటీవల నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ (అసాంక్రమిత వ్యాధులు) పెరిగాయి. చిన్న వయస్సు వారిలో గుండెపోటు, మధుమేహం రావడ చూస్తున్నాం. ఆహారంపై ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలి. వ్యాయమం చేసుకునేందుకు క్రీడామైదానాలను అభివృద్ధి చేయాలి.

సీజనల్ వ్యాధులు తగ్గించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి?

సీజనల్ వ్యాదులు రాకుండా వర్షకాలానికి ముందుగానే కార్యాచరణ చేపట్టి నిదులు కేటాయించి నివారణ చర్యలు తీసుకోవాలి. పారిశుధ్యంపై మరింత శ్రద్ధ వహించాలి. యాంటీ బయాటిక్స్ విచ్చలవిడిగా వాడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అర్హత లేని వారు చిన్న, చిన్న రోగాలకు అవగాహన లేమితో విపరీతంగా యాంటీబయాటిక్స్ రాస్తున్నారు. రాబోయే కాలంలో ఇవి పన చేయకుండా నిర్వీర్యమయ్యే ప్రమాదముంది. పరిశుభ్రంగా ఉండడం అలవాటుగా మార్చుకోవాలి. దోమల నివారణ, పారిశుధ్యం వంటి చర్యలు సంయుక్తంగా చేపట్టాలి. ఇన్ఫెక్షన్ రాకుండా చూసుకుంటే యాంటీబయాటిక్స్ వాడే అవసరముండదు. లేకపోతే నాన్న పులి వచ్చే... అన్నట్టు యాంటీ బయాటిక్స్ నిజంగా అవసరమైనప్పుడు ఉపయోగపడవు.

ప్రాథమిక వైద్యం మరింత బలోపేతం కావాల్సిందే

- నియామకాలపై దృష్టి సారించాలి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం జరగకుండా ఆ సమాజం ప్రగతిని సాధించలేరనేది సత్యం. కరోనా మహమ్మారితో ప్రపంచవ్యాప్తంగా ఆర్థికంగా బలంగా ఉన్న దేశాలకు సైతం మహమ్మారి దెబ్బకు వణికిపోవడం, ప్రజారోగ్య వ్యవస్థ బలంగా ఉన్న దేశాలు ధీటుగా ఎదుర్కొనడం కండ్ల ముందు సాక్షాత్కరించిన దశ్యం. ఈ నేపథ్యంలో ఆయా ప్రభుత్వాలు ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గుర్తించాయి. అదే క్రమంలో రాష్ట్రం ప్రభుత్వ వైద్యవ్యవస్థను బలోపేతం చేసేందుకు పూనుకున్నది. ప్రభుత్వం తీసుకుంటున్న అనేక చర్యలు, కార్యక్రమాలు పలువురి ప్రశంసలు అందుకుంటున్నాయి. అదే సమయంలో ప్రాధాన్యతలను గుర్తించాల్సిన విషయంపై పలు సూచనలు వస్తున్నాయి. వాటిని పరిగణలోకి తీసుకుంటే ప్రజలకు మరింత మేలు జరిగే అవకాశముంది.

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నది. ఇప్పటికే ప్రభుత్వ ప్రయివేటు మెడికల్ కాలేజీల నుంచి రాబోయే మూడు, నాలుగేండ్లలో ప్రతి ఏడాది 8 వేల మందికిపైగా ఎంబీబీఎస్ పూర్తి చేసుకుని బయటికొచ్చే వారి సేవలను ప్రజలకు ఉపయోగించుకునేలా నియామకాలు చేపట్టాల్సి ఉంటుంది. లేకపోతే ప్రయివేటు లేదా విదేశాలకు ఉపాది కోసం వెళ్లే పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉంది.

ప్రభుత్వం తీసుకున్న చర్యలతో ఇప్పటికే రాష్ట్రంలో మాతా, శిశు మరణాల సంఖ్యను గణనీయంగా తగ్గించగలిగింది. వ్యాక్సినేషన్, ఇమ్యూనైజేషన్ కార్యక్రమాల్లోనూ ముందు వరసలో నిలిచింది. అదే సమయంలో ప్రాథమిక వైద్యాన్ని బలోపేతం చేసేందుకు పెద్ద ఎత్తున బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాల వ్యవస్థను తీసుకొచ్చి వైద్యరంగాన్ని మూడంచెల నుంచి ఐదెంచల వ్యవస్థగా మార్చి క్రమబద్ధీకరించే ప్రయత్నం చేసింది. వీటి ద్వారా ప్రజలకు చిన్న, చిన్న రోగాలు వచ్చిన సందర్భాల్లో మందులిచ్చేందుకు ఉపయోగిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివారణ, చికిత్స, పునరావాసం, అవసానదశలో ఉపశమనం (పాలియేటివ్ కేర్) లాంటివి ప్రాథమిక ఆరోగ్య దశలోనే అందేలా చూడాలని సూచించింది. ఆ మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తీర్చిదిద్దితే బాగుంటుందని డాక్టర్లు సూచిస్తున్నారు. ఆరోగ్య అవగాహన, దాని పట్ల ప్రేరణ కలిగిస్తూ, ప్రవర్తనలు, అలవాట్ల వల్ల వచ్చే రోగాల నుంచి బయటపడేందుకు ప్రాథమిక స్థాయిలోనే నిర్మాణం ఉండాల్సిన అవసరముంది. అక్కడి ప్రాథమిక వైద్యమందించే డాక్టర్లకు ఈ మేరకు తగిన శిక్షణ ఇస్తే బాగుంటుంది. ఈ దిశగా కుటుంబంలోని అన్ని వయస్సుల వారి ఆరోగ్యాన్ని చూడగలిగిన ఫ్యామిలీ మెడిసిన్ చదివిన వైద్యుల సేవలను ఉపయోగించుకోవచ్చు. ఇప్పటికే ఫ్యామిలీ మెడిసిన్ (కుటుంబ వైద్యం) చదివిన వారి సేవలను ఉపయోగించుకున్న రాష్ట్రాలు, దేశాల్లో ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థ బలోపేతంగా ఉన్న అనుభవాలున్నాయి. పాఠశాల స్థాయిలోనే ఆరోగ్య అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా కూడా మెరుగైన ఫలితాలుంటాయని నిపుణులు సూచిస్తున్నారు.

ప్రాథమిక ఆరోగ్యానికి ఎక్కువ నిధులు కేటాయించాలి...డాక్టర్ శ్రీనివాస్

ఆరోగ్యరంగ బడ్జెట్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఎక్కువ నిధులు కేటాయించాలని అకాడమీ ఆఫ్ ఫ్యామిలీ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ సూచించారు. ఆస్పత్రుల్లో ప్రసవాలు పెరగడం శుభపరిణాం. మాతా, శిశువుల ఆరోగ్యం, మరణాలను తగ్గించారు. వ్యాక్సినేషన్ ప్రక్రియ లాంటి వాటిలో మంచి ప్రగతి కనిపిస్తున్నది. నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ (ఎన్‌సీడీ) క్లినిక్‌లు నామమాత్రంగా మారాయి. వాటిలో ఉన్న వైద్యులకు బిహేవియర్ ఛేంజ్ కౌన్సిలింగ్ పద్ధతిపై శిక్షణ ఇవ్వాల్సిన అవసరముంది. ఎన్ఎంసీ గుర్తించిన ఫ్యామిలీ మెడిసిన్ రెండు సంవత్సరాల కోర్సును జిల్లా ఆస్పత్రులు, 50 బెడ్లు, 100 బెడ్లు ఉన్న ఆస్పత్రుల్లో ప్రారంభించాలి. ఫ్యామిలీ మెడిసిన్ చేసిన డాక్టర్ల సేవలు ప్రాథమిక ఆరోగ్య సేవల్లో గణనీయంగా ఉపయోగపడతాయి.

నిరుపేదలకు ఉచిత వైద్యం

- మల్లుస్వరాజ్యం మెమోరియల్ వైద్యశాల సేవలు
- మధ్యతరగతి ప్రజలకు రూ.50కే వైద్యం
- పేదవాడల్లో, కాలనీల్లో హెల్త్‌క్యాంపులు
- ఆదర్శంగా నిలుస్తున్న ట్రస్టు వైద్యశాల సేవలు
- త్వరలో రూ.100కే నెలకు సరిపడా బీపీ, షుగర్ మందులు



మల్లు స్వరాజ్యం మెమోరియల్ ట్రస్ట్ ఆస్పత్రి



హెల్త్‌క్యాంప్ చేపట్టి ఉచిత వైద్య సేవలు అందజేస్తున్న వైద్య సిబ్బంది

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

వైద్యం.. నేడు ఖరీదుగా మారిన సేవ. ఒకప్పుడు ప్రజలకు సేవలు చేసేందుకు ఈ వృత్తి ఎంచుకోగా.. ఇప్పుడు త్వరగా ఆదాయం సంపాదించుకునే సాధనం. ఫలితం ఓ సగటు మనిషి జ్వరం వచ్చిందని, జలుబు చేసిందని ఆసుపత్రికి వెళ్తే ఆ టెస్టు, ఈ టెస్టు అని వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సిందే. సామాన్యుడికి వైద్యం అందలేని ఈ పరిస్థితుల్లో 'మల్లు స్వరాజ్యం మెమోరియల్ వైద్యశాల' ఆధ్వర్యంలో నిరుపేదలకు పూర్తిగా ఉచిత వైద్యం అందిస్తున్నారు. ఇక మధ్యతరగతి నుంచి అందరికీ కేవలం రూ.50కి వైద్యం అందజేస్తున్నారు. అలాగే పేదవాడల్లో, కాలనీల్లో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తూ పేదలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నారు. డాక్టర్స్ డే పురస్కరించుకొని ప్రత్యేక కథనం..

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం జ్ఞాపకార్థం.. సాయుధ పోరాట దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 17వ తేదీ, 2022లో నిజామాబాద్ నగరంలోని హమాల్‌వాడిలోని మల్లుస్వరాజ్యం మెమోరియల్ కార్యాలయంలో వైద్యశాలను ప్రారంభించారు. డాక్టర్ రవీంద్రనాథ్ సూరి, డాక్టర్ జయసీ నెహ్రూ, డాక్టర్ రామ్మోహన్‌రావు తదితరులు ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. పేదవాళ్లకు ఉచిత వైద్యం అందించే లక్ష్యంతో ఈ వైద్యశాల ప్రారంభించినట్టు ఆ మెమోరియల్ ట్రస్టు కార్యదర్శి కే రామ్మోహన్‌రావు తెలిపారు. సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు చికిత్స అందజేస్తున్నారు. గుర్రాల సరోజినమ్మ ఆర్థిక సహకారంతో మెడికల్ దుకాణం సైతం ప్రారంభించారు. ప్రతిరోజూ 20 నుంచి 25 మంది వివిధ రోగాలకు చికిత్స తీసుకుంటున్నారు. ఈ వైద్యశాలలో చికిత్సలు అందిస్తూనే మరోవైపు జిల్లావ్యాప్తంగా ఉచిత మెడికల్ క్యాంపులను నిర్వహిస్తున్నారు. ఇటీవల నాందేవ్‌వాడలోని వైద్యశాలతో పాటు అర్సాపల్లి, బహుజనకాలనీతో పాటు వర్నిలో మెడికల్ క్యాంపులు చేశారు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. అలాగే కంతులు, రొమ్ములలో గడ్డలు, చికిత్సకు మానని పుండ్లు, గొంతులో గరగర, మల, మూత్ర విసర్జన అలవాట్లలో మార్పులు, అసాధారణ రక్తస్రావం, తలనొప్పులు ఇలా పలు సమస్యలకు ఈ క్యాంపులలో చికిత్సలు అందజేస్తున్నారు. ప్రజల నుంచి కూడా ఈ క్యాంపులకు పెద్దఎత్తున స్పందన లభిస్తోంది. ఒక్కో హెల్త్ క్యాంపునకు 150-200 మందికి చికిత్స అందజేస్తున్నారు. ఇక వైద్యశాలలో సీజనల్ వ్యాధులతో పాటు కార్డియాలజీ, బీపీ, షుగర్ రోగులకు చికిత్సలు అందజేస్తున్నారు.





వైద్య సేవలు అందజేస్తున్న వైద్యులు, సిబ్బంది

వంద రూపాయాలకే నెల రోజుల బీపీ, షుగర్ మందులు

ఇటీవల కాలంలో బీపీ, షుగర్ రోగాలు ప్రజలను తీవ్ర ఇబ్బందుల పాల్జేస్తున్నాయి. చిన్న వయస్సులోనూ అధిక రక్తపోటు, మధుమేహం బారినపడుతున్నారు. మారుతున్న ఆహారఅలవాట్లతో పాటు ధూమపానం, మద్యపానం, మానసిక ఒత్తిడితో బీపీ, షుగర్ బారినపడుతున్నారు. ప్రతినెలా బీపీ, షుగర్ మందులకు వందలాది రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఖాతాలో పింఛన్ పడితే చాలు అటు నుంచి మెడికల్ వెళ్లి మందులు కొనుగోలు చేస్తున్న పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో కేవలం రూ.100కే నెలకు సరిపడా బీపీ, షుగర్ మందులు త్వరలో అందించనున్నట్టు ట్రస్టు కార్యదర్శి రామ్మోహన్‌రావు తెలిపారు.

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

- సిపిఐఎంఎల్ ప్రజా పంథా రాష్ట్ర నాయకులు ప్రభాకర్

నవతెలంగాణ-ఆర్మూర్

దరఖాస్తు చేసుకున్న గిరిజనేతరులకు గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇవ్వాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ప్రభాకర్ తెలిపారు. సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని కుమార్ నారాయణభవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్, జిల్లా నాయకులు దేవారం, ముత్తెన్న మాట్లాడుతూ.. దరఖాస్తు చేసుకున్న పోడు భూములకు పట్టాలను అర్హులందరికీ ఇవ్వాలని అన్నారు. పోడు భూములపై జరిగిన ఉద్యమం సందర్భంగా కేసీఆర్ కుర్చీ వేసుకుని పోడు భూములకు పట్టాలు ఇప్పిస్తానని ప్రజలకు హామీనిచ్చి ఏళ్ళు గడుస్తోందన్నారు. అసెంబ్లీ సాక్షిగా పోడు చేస్తున్న ప్రతి కుటుంబానికి ప్రతి గిరిజన, గిరిజనేతరులకు పట్టాలు ఇస్తానని చెప్పిన నేడు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కొంతమందికే పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకుందామనే భావంతో కేసిఆర్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని వారు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లాల్లో 2,845 గ్రామ పంచాయతీల నుండి 4,14,353 దరఖాస్తు దారులు దరఖాస్తు చేసుకున్నారని, దాదాపు 12 లక్షల 46వేల పోడు భూములు ఇవ్వాల్సింది పోయి నేడు రాష్ట్రవ్యాప్తంగా కేవలం లక్షయాభై ఎకరాలకు పోడు భూములకు పట్టాలు ఇస్తానని చెప్పడం సిగ్గుచేటని వారు అన్నారు. నిజామాబాద్ జిల్లాలో దాదాపు 41 వేల మంది పోడు భూములకు దరఖాస్తులు చేసుకుంటే లక్ష రెండు వేల ఎకరాలు ఇవ్వాల్సింది ఉండగా కేవలం ఎనిమిది వేల ఎకరాలకు పట్టాలు ఇచ్చి మిగతా పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా అటు ప్రజలకు ఇటు ఫారెస్ట్ అధికారుల మధ్య చిచ్చు రేపడమే కేసీఆర్ లక్ష్మని వారు అన్నారు. అర్హులందరికీ పోడు పట్టాలు ఇవ్వని పక్షంలో కేసీఆర్ మీద ఉద్యమం తప్పదని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా సబ్ డివిజన్ కార్యదర్శి బి కిషన్, నాయకులు గంగాధర్, రాజన్న, రమేష్, గంగన్న, నరేందర్, అరవింద్, నజీర్, రవి, విజయ్, నజీర్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రభాకర్

చంద్రశేఖర్ ఆజాద్ కాల్పుల ఘటనపై న్యాయవిచారణ జరపాలి

- బహుజన లెఫ్ట్ ఫ్రంట్

నవతెలంగాణ-కంఠేశ్వర్

భీం ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ పై ఉత్తర ప్రదేశ్ లోని సహారాన్ పూర్‌లో ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయనపై కాల్పులు జరిపిన దుండగులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్‌లో బిఎల్ఎఫ్, భీం ఆర్మీల ఆధ్యర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్, భీం ఆర్మీ జిల్లా అధ్యక్షులు సంజీవ్ ససనేలు మాట్లాడుతూ.. ఉత్తర ప్రదేశ్ బిజెపి ప్రభుత్వ అండతోనే భీం ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్‌పై అగ్రకుల ముష్కర మూకలు దొంగచాటుగా కాల్పులు జరిపారని అన్నారు. దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీలైన బహుజన ప్రజలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న భీం ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ పై యోగి ప్రభుత్వం ఇప్పటికే చాలాసార్లు అక్రమ కేసుల్లో ఇరికించిందని వారు ఆరోపించారు. బిజెపి అనుసరిస్తున్న ఆధిపత్య కులాల దోపిడి విధానాలనకు వ్యతిరేకంగా ఉద్యమించే శక్తులను అణిచివేసే ఫాసిస్టు చర్యలకు పాల్పడుందని విమర్శించారు. కార్యక్రమంలో బహుజన మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గీతాంజలి, దండు జ్యోతి, జిల్లా నాయకురాలు కవిత, బిఎల్‌పి జిల్లా కన్వీనర్ కాంబ్లీ మధు, ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, బౌద్ధ సొసైటీ రాష్ట్ర నాయకులు అశోక్ భాగ్యవన్, భీం ఆర్మీ నాయకులు రాహుల్, అజయ్, బీఎల్‌టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

మల్లికార్జున్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకో

- బీఆర్ఎస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-ముప్కాల్

బాల్కొండ నియోజకవర్గ పరిధిలోని ప్రతి మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ప్రజల ముందుకు వెళ్తున్న నాయకుడు ప్రశాంత్ రెడ్డి అని, అలాంటి నాయకుడిపై మాట్లాడే ముందు నోరును అదుపులో పెట్టుకోవాలని బీఆర్ఎస్ మండల నాయకులు హెచ్చరించారు. మండల అధికార పార్టీ నాయకులు శుక్రవారం రైతు వేదిక సభ స్థలిలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు వేముల ప్రశాంత్ రెడ్డిపై బాల్కొండ బిజెపి పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఏలేటి మల్లికార్జున రెడ్డి చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని, స్థాయిని మించి మాట్లాడొద్దని హెచ్చరించారు.

ఈసందర్భంగా ఎంపీపీ సామ పద్మ-వెంకట్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బద్దం నర్సవ్వ-నర్సారెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేస్తుంటే చూసి ఓర్వలేక ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. బట్టాపూర్ క్వారీ విషయంలో నిజానిజాలు తెలుసుకొని మాట్లాడాలని హితువుపలికారు. మరోమారు మంత్రి ప్రశాంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కో అప్షన్ సభ్యులు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, యువజన సంఘం నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

వసతి గృహాలలో ఆన్‌లైన్ అడ్మిషన్ విధానం రద్దు చేయాలి

- పీడీఎస్‌యూ వినతి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

వసతి గృహాలలో ఆన్లైన్ అడ్మిషన్ విధానం రద్దు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో బీసీ సంక్షేమ కార్యాలయం ముందు నిరసన తెలిపి జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఆర్.గౌతమ్ కుమార్, జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ... బీసీ హాస్టల్ అడ్మిషన్స్‌కోసం ఆన్లైన్ విధానం తెచ్చారని, మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తున్నారని, దీని వల్ల గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని మండిపడ్డారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్లో సీట్లు కేటాయించాలని అది కూడా పాత పద్ధతిలోవ్ అడ్మిషన్స్ ఇవ్వాలని అన్నారు. జిల్లాలో 34 బీసీ హాస్టల్స్ ఉంటే కేవలం 22 హాస్టల్స్ సొంతభవనాలు ఉన్నాయని మిగతా హాస్టల్స్ అన్ని అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని, వెంటనే పక్క భవనాలు నిర్మించాలని అన్నారు. గత విద్యా సంవత్సరం హాస్టల్ విద్యార్థులకు కాస్మొటిక్, మెస్ ఛార్జీలను పెంచుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేటి వరకు అమలు చేయకపోవడం శోచనీయమని, వెంటనే పెంచిన చార్జీలు అమలు చేయాలని, ఇంచార్జ్ వార్డెన్ వ్యవస్థను రద్దుచేసి ప్రతి హాస్టల్ కు వార్డెన్‌ను నియమించాలని, హాస్టల్స్ లో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కార్తిక్, సంతోష్, సహాయ కార్యదర్శులు ప్రిన్స్, దేవిక మరియు నాయకులు అక్షయ్ , మనోజ్ తదితరులు పాల్గొన్నారు.




ధర్నా చేపట్టిన నాయకులు

సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టం చేయాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, కనీస వేతనం 600 రూపాయలకు పెంచాలని. 50 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కార్మికులకు ఐడి కార్డులు ఇచ్చి 10 వేల జీవన భృతి ఇండ్ల స్థలాలు కేటాయించి కేంద్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఇవ్వాలని. వ్యవసాయ కార్మిక కుటుంబాలకు కేజీ టు పీజీ విద్యను ప్రభుత్వమే ఉచితంగా అందించాలని అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రామకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.గంగాధర్, జిల్లా మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో యాంత్రికరణ పెరగడం వల్ల. రోజురోజుకు కార్మికులకు పని లేకుండా పోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో కోత విధిస్తూ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. కేంద్రం బడ్జెట్లో ఉపాధి హామీ నిధులు పెంచి కార్మికులకి 300 రోజుల పని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కనీస వేతనాల చట్టం 1948లో వచ్చిన అమలుకు నోచుకో పోవడం సిగ్గుచేటని అన్నారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సాయగౌడ్, జి కిషన్ మాట్లాడారు. వ్యవసాయ మహిళా కార్మికులు ప్రసూతి సమయంలో 6 నెలల పాటు పదివేల చొప్పున జీవనభృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పి.రాజేశ్వర్, వడ్డెన్న, ఏఐపికెఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి సాయి రెడ్డి, ఎస్.కె.నజీర్, గంగ మల్లు, జిల్లా కోశాధికారి బి.అశోక్ ఏఐపికెఎంఎస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న నాయకులు